

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

కొందరు అసూయతో కలలు కంటున్నారు.కానీ అమరావతి అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు



సంపుటి : 14 | సంచిక : 14 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 11-01-2026 | పేజీలు :12 | వెల :03/-


## నారా భువనేశ్వరికి అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డ్

పల్లె వెలుగు. జనవరి 10:




భారత డెయిరీ రంగ అభివృద్ధిలో విశిష్ట సేవలకు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరికి ప్రతిష్ఠాత్మక 'అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు–2025'ను సౌత్‌జోన్ ప్రదానం చేసింది. నారా భువనేశ్వరికి అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డ్ భారత డెయిరీ రంగ అభివృద్ధిలో విశిష్ట సేవలకు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరికి ప్రతిష్ఠాత్మక 'అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు–2025'ను సౌత్‌జోన్ ప్రదానం చేసింది. డెయిరీ పరిశ్రమ అభివృద్ధిలో ఆమె చూపిన దూరదృష్టి నాయకత్వం, రైతుల సాధికారతకు చేసిన విశేష కృషి, డెయిరీ ఎకోసిస్టంపై ఆమె కల్పించిన సానుకూల ప్రభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డు వరించింది. ఈనెల 9న కేరళలోని కోజికోడ్‌లో కాలికట్ ట్రేడ్ సెంటర్, డాక్టర్ వర్గీస్ కురియన్ నగర్‌లో నిర్వహించిన సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్–2026 ప్రారంభ సమావేశంలో ఆ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి జె.చించు రాణి చేతుల మీదుగా భువనేశ్వరి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ అవార్డు అందుకోవడంపై భువనేశ్వరి స్పందించారు. తనకు ఈ గౌరవాన్ని అందించిన ఇండియన్ డెయిరీ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. భారత డెయిరీ రంగం అభివృద్ధి, శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని మరోసారి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు(జవీ జష్ట్రుఅఎతీుఝుఎబ).. తన సతీమణి నారా భువనేశ్వరిపై ప్రశంసలు కురిపించారు. ఆమెకు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారాయన. పాడి రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత కోసం ఆమె చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ పురస్కారం భువనేశ్వరి సహా ఆమె బృందానికి దక్కాల్సిన సరైన గుర్తింపని సీఎం పేర్కొన్నారు. ఈ గౌరవం వెనుక ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతుల కృషి ఉందన్నారు.

## నేను డాక్టర్ ను కాదు.. కానీ సోషల్ డాక్టర్: సీఎం రేవంత్

పల్లె వెలుగు. జనవరి 10:




,వీహైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరిగిన 'ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్' ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ..ఈరోజు (శనివారం) హెచ్ఐసీసీలో జరిగిన 'ఫెలోస్ ఇండియా కాన్ఫరెన్స్' ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'నేను వైద్యుడిని కాకపోవచ్చు, కానీ సమాజంలోని సమస్యలను, రుగ్మతలను గుర్తించి పరిష్కరించే సోషల్ డాక్టర్ అని అన్నారు. రాజకీయ నాయకులు సమాజ ఆరోగ్యాన్ని కాపాడాలని, వైద్యులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, వైద్యులు తమ పరిశోధనల ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందేలా చూడాలని ఆయన కోరారు.మీ నాలెడ్జ్‌ని అప్ గ్రేడ్ చేసుకోవడంతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌కు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కొత్త విషయాలను తెలుసుకోవడం, నైపుణ్యాన్ని పెంచుకోవడం మానేస్తే మీ కెరీర్ కు ముగింపు పలికినట్లే అవుతుందని చెప్పుకొచ్చారు. ఈ కాన్ఫరెన్స్ హైదరాబాద్ లో జరగడం ఎంతో గర్వకారణమని.. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాలలో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రజల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతారని ప్రతిఒక్కరూ ఎంతో బలంగా నమ్ముతారని రేవంత్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని సీఎం రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. తమ పాలసీని మెరుగుపరచడానికి మీలాంటి వైద్యులతో కలిసి పనిచేయడానికి తామెప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతికతలతో ఆరోగ్య సంరక్షణ హైటెక్నాలజీతో ముడిపడి ఉంటుందని అన్నారు. ఈ మధ్య కాలంలో గుండె జబ్బులతో చాలా మంది చనిపోతున్నారని.. అలాంటి సమయంలో బాధితులను ఎలా రక్షించాలో విద్యార్థులకు బోధించాలని రేవంత్ రెడ్డి హితవుపలికారు. క్వాలిటీ ఆఫ్ హెల్త్ కేర్ గురించి అంతా కృషి చేయాలని అందరినీ కోరుతున్నట్లు తెలిపారు.

## జూదం ఆడితే కఠిన చర్యలు

పల్లె వెలుగు. జనవరి 10:



సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎక్కడైనా కోడి పందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. తన కార్యాలయం నుంచి ఆయన శనివారం పత్రికా ప్రకటన విడుల చేశారు.జూదం ఆడితే కఠిన చర్యలుకోడి పందేలు, పేకాట నిషేధంసంక్రాంతిని అందరూ ఆనందంగా చేసుకోవాలిఎస్పీ హర్షవర్ధన్‌రాజుఒంగోలు క్రైం, జనవరి 10 సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఎక్కడైనా కోడి పందేలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. తన కార్యాలయం నుంచి ఆయన శనివారం పత్రికా ప్రకటన విడుల చేశారు. సంప్రదాయ క్రీడలైన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ పోటీలను నిర్వహించుకోవాలని సూచించారు. పండుగను అందరూ కుటుంబ సభ్యులతో కలిపి ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. జిల్లా పరిధిలోని పట్టణాలు, గ్రామాల్లోని శివార్లలో కోడి పందేలు, పేకాట, గుండాట తదితతరవి నిషేధమన్నారు. వాటిని ప్రోత్సహించిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే అలాంటి అసాంఘిక కార్యకలాలు నిర్వహించే వారిని గుర్తించి బైండోవర్ చేశామన్నారు. పెరిగిన సాంకేతికతను ఉపయోగించుకుని డ్రోన్‌ల సహాయంతో అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే 91211 02266 నంబర్‌కు వాట్సాప్ ద్వారా, 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వణికిస్తున్న వాయు కాలుష్యం!



పల్లె వెలుగు. జనవరి 10:

వాయు కాలుష్యం భారత్‌ను వణికిస్తోంది. స్వచ్ఛమైన గాలి పీల్చలేని దుస్థితి ఏర్పడింది. ప్రధానంగా పట్టణాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. దీర్ఘకాలిక కాలుష్యాన్ని ఎదుర్కొంటున్న దేశంలోని 44 శాతం నగరాలు సీఆర్ఈఏ తాజా అధ్యయనం వెల్లడి వాయు కాలుష్యం భారత్‌ను వణికిస్తోంది. స్వచ్ఛమైన గాలి పీల్చలేని దుస్థితి ఏర్పడింది. ప్రధానంగా పట్టణాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. రాజధాని ఢిల్లీతో పాటు దేశంలోని వందలాది నగరాలు కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయి. దేశంలోని దాదాపు 44 శాతం నగరాలు దీర్ఘకాలిక వాయు కాలుష్యాన్ని ఎదుర్కొంటున్నాయని తాజా అధ్యయనం వెల్లడించింది. ఇది గాలిలో నిరంతర ఉద్గారాల వలన కలిగే ఒక నిర్మాణాత్మక సమస్యను సూచిస్తుందని సెంటర్ ఫర్ రిసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్ఈఏ) తన నివేదికలో పేర్కొంది. వీటిల్లో నాలుగు శాతం నగరాలు మాత్రమే నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సీఏపీ) పరిధిలో ఉన్నాయని తెలిపింది. శాటిలైట్ డేటా ఆధారంగా, సీఆర్ఈఏ దేశంలోని 4,041 నగరాల్లో పీఎం2.5 స్థాయిలను విశ్లేషించింది. 2014, 2024 మొధ్య ఒక్క కొవిడ్ ప్రభావిత ఏడాది 2020 మినహా అన్ని సంవత్సరాల్లో 4,041కు గానూ 1,787 నగరాలు జాతీయ వార్షిక పీఎం2.5 ప్రమాణాన్ని మించిపోయాయని నివేదిక పేర్కొంది. ప్రకారం బర్నీహాట్ (అస్సోం), ఢిల్లీ, మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి.

## సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో మోదీ సాదర స్వాగతం



- సోమనాథ్ ఆలయంపై 1026లో తుర్కియే పాలకుడు గజనీ మహ్మద్ దాడి విధ్వంసం చేశాడు.
- పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు.
- అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటన.

## శీతాకాలం.. మార్నింగ్ వాక్‌కి వెళ్లడం మంచిదేనా?




పల్లె వెలుగు. జనవరి 10:

చలికాలం వచ్చిందంటే చాలా మందికి మార్నింగ్ వాక్ చేయాలా.. వద్దా.. అనే సందేహం మొదలవుతుంది. చల్లని గాలి, పొగమంచు కారణంగా బయటకు వెళ్లేందుకు కొంత వెనుకాడుతుంటారు..శీతాకాలంలో ఉదయం వాకింగ్ చేయడం ఆరోగ్యానికి చాలా మంచిదే. చల్లని వాతావరణం వల్ల శరీరానికి ఉత్సాహం పెరుగుతుంది. అలాగే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రోజంతా చురుగ్గా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. అయితే ఇలాంటి సమయాల్లో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.చలికాలంలో ఉదయం ఉష్ణోగ్రత తక్కువగా ఉండటం వల్ల కీళ్ల నొప్పులు, శ్వాస సమస్యలు ఉన్నవారు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. నేరుగా బయటకు వెళ్లకుండా.. ముందుగా ఇంట్లో తేలికపాటి స్ట్రెచింగ్ చేయడం మంచిది. పూర్తిగా వేడి దుస్తులు ధరించి మాత్రమే బయటకు వెళ్లాలి.మార్నింగ్ వాక్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు..రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. షుగర్, బీపీ వంటి సమస్యలు కంట్రోల్ అవుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. అయితే పొగమంచు ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం మంచిది కాదు. సూర్యోదయం తర్వాత వాతావరణం కొంచెం తేలికపడినప్పుడు వాకింగ్ చేయడం ఉత్తమం. వాకింగ్‌కు వెళ్ళేటప్పుడు గ్లౌజులు, మఫ్లర్, స్వెట్టర్ తప్పనిసరిగా ధరించండి. ముందుగా 5 నిమిషాలు వార్మప్ చేయండి. నెమ్మదిగా నడక మొదలుపెట్టి తర్వాత వేగం పెంచండి. నీళ్లు తాగడం మర్చిపోవద్దు. శ్వాస సమస్యలు ఉన్నవారు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. నేరుగా బయటకు వెళ్లకుండాఅస్వస్థతగా ఇంట్లో తేలికపాటి స్ట్రెచింగ్ చేయడం మంచిది. పూర్తిగా వేడి దుస్తులు ధరించి మాత్రమే బయటకు వెళ్లాలి.మార్నింగ్ వాక్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు..రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది.

## ప్రైవేటు ఫైనాన్స్‌లకు టోకరా

పల్లె వెలుగు. జనవరి 10:



వీరిజిస్ట్రేషన్ శాఖను బోల్తాకొ ట్టించి ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు రూ.6కోట్ల మేర టోకరా వేసిన ఘనుడు పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. రాష్ట్రం లో విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, ఒంగోలులో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలను తన తెలివితేటలతో బోల్తా కొట్టించాడు. అందుకు సంబం ధించి ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యా యి.ప్రైవేటు ఫైనాన్స్‌లకు టోకరారూ.6కోట్ల రుణాలు గోల్‌మాల్ రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో కేసులురిజిస్ట్రేషన్ శాఖకు నకిలీ అఫిడవిట్ఒకరు అరెస్టు, పరారీలో ముగ్గురుఒంగోలు క్రైం, రిజిస్ట్రేషన్ శాఖను బోల్తాకొ ట్టించి ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు రూ.6కోట్ల మేర టోకరా వేసిన ఘనుడు పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. రాష్ట్రం లో విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, ఒంగోలులో ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలను తన తెలివితేటలతో బోల్తా కొట్టించాడు. అందుకు సంబం ధించి ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యా యి. అయితే ఎక్కడా మోసగాడిని అరెస్టు చేసిన దాఖలాలు లేవు. గతేడాది నవంబరులో ఒంగోలులో నమోదైన కేసులో ఈ కేటుగాడి తల్లిని ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఒంగోలు హౌసింగ్ బోర్డులో లక్షలు తీసుకున్నాడు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
ఆదివారం 11-01-2026

## "సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యం "చాగలమర్రి





**పల్లె వెలుగు. జనవరి 10:**
రిజాతీయ రహదారిపై టోల్ ప్లాజా ఉద్యోగులకు వృత్తిపరమైన బాధ్యతలు ప్రవర్తన నైపుణ్యాలు మరియు టీం వర్క్ అత్యవసర వైద్య సేవలు సిపిఆర్ మరియు రాజ్మార్గ్ యాత్ర యాప్ ఉపయోగాలు మొదలగు వాటిపై మంచి శిక్షణ ఇచ్చి వారి సేవలను మరింత సురక్షితం చేసే లక్ష్యంతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మరియు హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ వారు సంయుక్తంగా రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ సహకారంతో నంద్యాల జిల్లా చాగలమర్రి టోల్ ప్లాజా వద్ద శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ జాతీయ అధికారి తిరునగరి నటరాజ్ మరియు, మాస్టర్ ట్రైనర్స్ సుదర్శన్, గోపి నాయక్ శిక్షణలో భాగంగా మాట్లాడుతూ ఈ శిక్షణ ఉద్యోగుల వృత్తి సామర్థ్యాలను పెంపొందించి ప్రయాణికులకు సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యం అని అన్నారు . రాయలసీమ ఎక్స్ప్రెస్ వే ఆపరేషన్స్ మేనేజర్ శ్రీనివాస్ మరియు టోల్ మేనేజర్ నింగరాజ్ మాట్లాడుతూ ఈ రకమైన శిక్షణలు ఉద్యోగులలో ఉత్సాహాన్ని పెంచి మరింత నైపుణ్యవంతంగా తమ బాధ్యతలు నిర్వర్తించేలా దోహదపడతాయని సిపిఆర్ శిక్షణ వల్ల ప్రాణాలను రక్షించడంలో గోల్డెన్ హవర్ ( ప్రమాదం జరిగిన మొదటి గంట ) ప్రాముఖ్యత,రాజ్మార్గ్ యాత్ర యాప్ వల్ల ఉపయోగాలు తెలుస్తాయని ప్రశంసించారు.

## కళ్యాణ్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



**హైదరాబాద్,జనవరి 10**
పటాన్ చెరు సాయి దర్శిని కాలనీలో కళ్యాణ్ స్కూల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ థాకూరు కిన్నెర ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందంతో మరియు విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాలను స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన భోగి మంటలు, గొబ్బెమ్మలు, రంగురంగుల ముగ్గులు వేసి బసవన్నల ఆటపాటలతో పల్లెటూరు స్వచ్ఛమైన వాతావరణం



తలపించేలాగా ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రాచీన తెలుగు సంస్కృతికి సాంకేతలైన పండుగలు భావితరాల విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రతి పండుగల గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్ర, జారిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు టిడిపి నాయకుల సాయం



**లబండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 10 :-**
ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ కుటుంబాన్ని ఆదుకుని తెలుగుదేశం నాయకులు మానవత్వాన్ని చాటుకున్నారు. వెలుగోడు లో ఓ ఆటో డ్రైవర్ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబం గడవడం కష్టంగా మారింది. ఆ డ్రైవర్ కు చెందిన కుటుంబం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని కలసి మీ వంతు ఏదైనా ఆర్థిక సాయం చేయమని అర్థించింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు బూతు ఇంచార్జీలు చమన్, ఇంతియాజ్, మస్తాన్ ముగ్గురు కలిసి పలువురు దాతలను కలిసి డ్రైవర్ ఆర్థిక పరిస్థితిని వివరించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు వెంటనే స్పందించి 15వేల రూపాయల విలువచేసే నిత్యావసర వస్తువులను ఆ కుటుంబానికి అందజేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడంలో స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి టిడిపి కార్యకర్తలకు డాక్టర్ జాకీర్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నంద్యాలకు రైల్వే పిట్ లైన్ కోసం ప్రత్యేక కృషి

**రైల్వే పిట్ లైన వల్ల నంద్యాల వాసులకు ఉద్యోగ, ఉపాధి.నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాలకు రైల్వే పిట్ లైన్ (లేదా వాషింగ్ పిట్ లైన్) కోసం ప్రత్యేక కృషి చేస్తున్నానని, ఇప్పటికే ఈ విషయం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తెచ్చానని, వీటిపై పరిశీలించి నివేదిక ఇవ్వాలని రైల్వేశాఖ ఉన్నతాధికారులను కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆదేశించినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం తెలిపారు.రైల్వే పిట్ లైన్ వల్ల నంద్యాల వాసులకు ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని, రైల్వే పిట్ లైన్ (లేదా వాషింగ్ పిట్ లైన్ అనేది ఒక నియమించబడిన ట్రాక్, తరచుగా పట్టాల క్రింద ఒక తనిఖీ గొయ్యి ఉంటుంది, ఇది ప్రయాణీకుల కోచ్‌లు లేదా లోకోమోటివ్‌ల యొక్క సాధారణ శుభ్రపరచడం, తనిఖీ, పరీక్ష చిన్న నిర్వహణ కోసం ఉపయోగించబడుతుంది, దీని వలన సిబ్బంది రైలు కింద వైపులా సులభంగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది, కడగడం, బోగీలను తనిఖీ చేయడం, తదుపరి ప్రయాణానికి ముందు భద్రతను నిర్ధారించడం వంటి పనులు చేస్తారు. కోచింగ్ డిపోలలో మొత్తం రేక్‌లకు సమర్థవంతంగా సేవ చేయడానికి, టర్నరౌండ్ సమయాన్ని తగ్గించడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఇవి కీలకమైనవి అని తెలిపారు. నంద్యాలలో ఈ పిట్ లైన్ ఏర్పాటు వల్ల వందల మంది స్థానికులకు కూడా ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.



# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**పందిపాడులో రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో పాత భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కూడిన అత్యాధునిక కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు. శనివారం కల్లూరు మండలం పందిపాడు గ్రామ సచివాలయంలో నిర్వహించిన 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, రైతులకు కొత్త పాస్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త పాస్ పుస్తకాల విశిష్టతను వివరించారు:హైటెక్ సెక్యూరిటీ: ప్రతి పుస్తకంలో క్యూఆర్ కోడ్ ఉంటుందని, దీన్ని స్కాన్ చేయగానే పొలం పూర్తి వివరాలు ప్రత్యక్షమవుతాయని పేర్కొన్నారు.తారుమారు అసాధ్యం: భూమికి సంబంధించిన అక్షాంశం , రేఖాంశం వివరాలు భద్రపరిచామని, వీటిని ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు. వీటిని డూప్లికేట్ చేయడం అసాధ్యమన్నారు.బ్యాంకు రుణాలు: పాస్ పుస్తకాలు



బ్యాంకుల్లో ఉన్న రైతులకు ఇబ్బంది కలగకుండా, తహసీల్దార్లే బ్యాంకు అధికారులతో మాట్లాడి పాత వాటి స్థానంలో కొత్తవి రీప్లేస్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి:జిల్లాలో చుక్కల భూములు, దేవాదాయ భూమిగా పొరపాటున నమోదైన పట్టా భూములు, 22-ఏ వివాదాలు, వెబ్ ల్యాండ్ కరెక్షన్లను పరిష్కరించడానికి 'రెవెన్యూ క్లినిక్'లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు మూడు నెలల్లో ఈ సమస్యలన్నింటినీ కొలిక్కి తెచ్చేలా ప్రణాళికాబద్ధంగా పని చేస్తున్నామని వివరించారు.అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీమెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని



ఆదేశంఅనంతరం పందిపాడులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో నేల మీద కలిసి కూర్చున్న ఆమె, వారితో సరదాగా ముచ్చటించి ఉదయం ఏమి తిన్నారని అడిగి తెలుసుకున్నారు.నాణ్యతే ముఖ్యం: పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.తనిఖీలు: వంటగదిని, స్టాక్ రిజిస్టర్‌ను స్వయంగా పరిశీలించారు. ప్రీ-స్కూల్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాలు మార్గదర్శకంగా నిలవాలి

**విద్యాప్రమాణాల పెంపుకు కృషి చేయండి.రాష్ట్ర మైనార్టీ సంక్షేమం మరియు న్యాయ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపొందించేలా కృషి చేయాలని అలాగే ఉపాధ్యాయ సంఘాలు విద్యాప్రమాణాలను పెంపొందించటానికి పాటు పడాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మరియు న్యాయశాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు. రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ, రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ సంఘాల కాలెండర్లను, డైరీలను మంత్రి ఫరూక్ శనివారం తన నంద్యాల క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ




సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు మార్గదర్శక ధోరణితో విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాషోపాధ్యాయ సంస్థ నంద్యాల జిల్లా అధ్యక్షులు కన్నయ్య, కార్యదర్శి వుశేన్ మియ్యా,




సంఘనాయకులు వెంకటరాముడు, నబీసా, దామోధర్ ,నరేంద్ర,రఫీ, హబీబుల్లా, రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ సంఘనాయకులు అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, డా.నీలం వెంకటేశ్వర్లు, మాబుబాష తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రమట్టి రవాణా టిప్పర్ల అడ్డగింత


**పల్లె వెలుగు మహానంది మండలం**
గాజులపల్లె-నంద్యాల జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టి టిప్పర్లను మహాదేవపురం గ్రామస్థులు అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి సిరివెళ్ల మండల పరిధిలో శ్రీ సర్వ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి, పొలాలకు, మహాదేవపురం గ్రామానికి సౌకర్యంగా వెళ్లే రాస్తాను జెసిబి యంత్రంతో తవ్వి ఇటుక బట్టిలకు తరలిస్తుండగా అడ్డుపడ్డారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. గత



కొన్ని రోజులుగా 15 టిప్పర్లతో ఎర్ర మట్టిని అక్రమంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని తెలిపారు. సుమారు అర కిలోమీటర్ వరకు 8 అడుగుల మేర తవ్వి తరలిస్తున్న ఏ అధికారి స్పందించడం



లేదన్నారు.జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించు కోవడంలేదని, అధికార పార్టీ నేతల అండతో నిత్యం భారీసంఖ్యలో ఎర్ర మట్టి రవాణా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారన్నారు.



ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని.. ఎర్రమట్టి టిప్పర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# క్రీడలతో ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసం: కమిషనర్ పి.విశ్వనాథ్





### ఘనంగా ప్రారంభమైన మున్సిపల్ ఉద్యోగుల క్రీడా పోటీలుగణతంత్ర దినోత్సవం నాడు విజేతలకు బహుమతుల ప్రదానం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడికి లోనయ్యే ఉద్యోగులకు క్రీడలు మానసిక ప్రశాంతతను, శారీరక దృఢత్వాన్ని ప్రసాదిస్తాయని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మున్సిపల్ ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలను ఆయన జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, ఉద్యోగుల మధ్య సమన్వయం, ఐక్యత మరియు పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. పోటీల వివరాలు:నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్, కౌన్సిల్ హాల్, ఇండోర్ మరియు అవుట్‌డోర్ స్టేడియంలలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. పురుషులకు: క్రికెట్, వాలీబాల్, షటిల్, చెస్, క్యారమ్స్. మహిళలకు: త్రోబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్ల పరుగు పందెం, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుట), షటిల్. ప్రత్యేక ఆకర్షణ: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా రంగోలి (ముగ్గుల) పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గణతంత్ర వేడుకల్లో బహుమతులు:శని, ఆదివారాల్లో జరిగే ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ఉద్యోగులందరూ క్రీడా స్ఫూర్తితో ఈ పోటీల్లో పాల్గొని వీటిని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, ఆర్ఓ జునైద్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతిరాం కళాశాలలో అధ్యాపకులకు ప్రాయోగిక అవగాహన సదస్సు

**నంద్యాల . జనవరి 10 . (పల్లె వెలుగు ):**

శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం మరియు జేఎన్‌టీయూఏ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఐదవ మరియు చివరి రోజు కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఎఫ్డిపి ఎఐ ఫౌండేషన్‌లు మరియు ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అంశాలపై నిర్వహించబడింది. ఉదయము సెషన్ లో డా. కె. వి. సుబ్బారెడ్డి, జనరల్ మేనేజర్, ఐఐఐటినిట్, ఐఐటీ తిరుపతి,ఎక్స్‌పర్ట్ సిస్టమ్స్, నాలెడ్జ్ అక్విజిషన్, మెటా నాలెడ్జ్ అంశాలపై విశదంగా వివరిస్తూ హ్యాండ్స్-ఆన్ సెషన్ ద్వారా పాల్గొన్న అధ్యాపకులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు. మధ్యాహ్న సెషన్ ను డా. ఎస్. విశ్వనాథ రాజు, సీనియర్ ప్రొఫెసర్, జేఎన్‌టీయూఏహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, జగిత్యాల నిర్వహించారు. ఈ సెషన్‌లో ఆయన ఎక్స్‌పర్ట్ సిస్టమ్ కాల్స్ పై వివరణ ఇచ్చి, అనంతరం రూల్ బేస్డ్ సిస్టమ్ సిమ్యులేషన్‌పై హ్యాండ్స్-ఆన్ సెషన్ నిర్వహించారు. వాలెడిక్టరీ కార్యక్రమం సందర్భంగా, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం అర్హత సాధించిన పాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎఫ్డీపీ సమన్వయకర్త మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎస్. ఎమ్. డి. ఫారూక్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డా. ఎస్. ఎమ్. డి. ఫారూక్ మాట్లాడుతూ,విజయవంతంగా నిర్వహించేందుకు నిరంతర సహకారం మరియు ప్రోత్సాహం అందించిన కళాశాల యాజమాన్యానికి మరియు ప్రిన్సిపాల్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, కార్యక్రమం విజయవంతంగా పూర్తికావడానికి నిరంతర మార్గనిర్దేశం మరియు సహకారం అందించిన జేఎన్‌టీయూఏ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. ప్రశాంతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, కార్యక్రమం నిర్వహణలో సహకరించిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపకులు మరియు విద్యార్థి వాలంటీర్లకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వాలెడిక్టరీ కార్యక్రమంతో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అధికారికంగా ముగిసింది. అధ్యాపకులు ఏఐ ఫౌండేషన్‌లు మరియు ఇంటెలిజెంట్ సిస్టమ్స్ పై విలువైన మరియు ఉపయోగకరమైన జ్ఞానం పొందారని తెలిపారు.




# కొత్త చెరువు ఆక్రమణ దారులకు నోటీసులు




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 10 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలోని కొత్త చెరువు ఆక్రమణదారులకు మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ఏడాది నవంబర్ నెలలో మంతా తుఫాన్ కారణంగా కొత్త చెరువు నిండిపోయి నీరంతా గ్రామంలో ప్రవహించడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. అప్పట్లో గ్రామాన్ని సందర్శించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో పాటు జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్ కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు మైనర్ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు కొద్దిరోజుల క్రితమే కొత్త చెరువు కొలతలు వేయడం జరిగింది. సరిహద్దులు నిర్ణయించిన మేరకు దాదాపు 32 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉన్నట్టుగా గుర్తించారు. చాలా రోజుల నుండి కొంతమంది చెరువు స్థలాలను ఆక్రమించుకొని పంటలను సాగు చేస్తూ ఉన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు 12 మంది ఆక్రమణదారులకు నోటీసులను జారీ చేశారు. భవిష్యత్తులో చెరువు స్థలాన్ని ఆక్రమించుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఇరిగేషన్ శాఖ అధికారులు గట్టిగానే హెచ్చరికలు జారీ చేశారు. దీనివల్ల భవిష్యత్తులో చెరువు ఆక్రమణకు గురికాకుండా తమ పొలాలకు నీరు పుష్కలంగా ఉంది అవకాశం ఉంటుందని రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువుల మరమ్మతులకు మహర్దశ బండి ఆత్మకూరు మండలంలో రాబోవు రోజుల్లో సాగునీటి చెరువులకు మహర్దశ పట్టే అవకాశం ఉంది. చాలా ఏళ్ల నుండి చెరువులకు మరమ్మత్తు లేకపోవడం వల్ల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు చెరువులకు ఉన్న డిస్ట్రిబ్యూటరీలు దెబ్బ తినడంతో పాటు, కాలువల సామర్థ్యం కూడా పూర్తిగా తగ్గిపోయింది. ఈ విషయంలో చెరువులు డిస్ట్రిబ్యూటరీలు కాలువలను మరమ్మత్తు చేయిస్తామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి నాలుగు రోజుల క్రితం మండలంలో జరిగిన ఒక సమావేశంలో ప్రకటించారు. చెరువులను ఆక్రమించుకున్న వ్యక్తులు ఎవరైనా ఉంటే స్వచ్ఛందంగా విరమించుకోవాలని సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. ఆక్రమణ విషయంలో రైతులు ఎవరైనా వచ్చి తనని అడిగినప్పటికీ ఎలాంటి ప్రయోజనం ఉండకూడదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో కాలువలు మరమ్మత్తులు అయితే చెరువుల సామర్థ్యం పెరిగిపోతుందని, దీనివల్ల నీరు కూడా పంట పొలాలకు పుష్కలంగా లభించే అవకాశం ఉంటుందని రైతుల ఆశ పడుతున్నారు.

# దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బీరువా విరాళం

**రుద్రవరం పల్లె వెలుగు:**



రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి దాతలు బీరువా విరాళంగా అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు గాంధీ బండల శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన దూదేకుల సెమినా దస్తగిరి దంపతులు డబల్ బీరువా ను దేవస్థానం సేవకై విరాళంగా అందజేశారన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రుద్రవరం. పల్లె వెలుగు :**



నేడు విద్యుత్ సరఫరా నిపివేస్తున్నట్లు విద్యుత్ ఏయి రాజశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం సబ్ స్టేషన్ క్రింద ఉన్న రైతులకు తెలియజేయడం ఏమనగా శనివారం శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడం వలన రుద్రవరం సబ్ స్టేషన్ మెయింటనెయన్స్ చేయలేదు కనుక 11 వ తేదీ ఆదివారం రుద్రవరం సబ్ స్టేషన్ మెయింటనెయన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి మధ్యాహ్నం 02-00 గంటల వరకు సప్లై ఉండదు కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత ఇవ్వడం జరుగుతుందన్నారు.

# బొప్పాయి సాగులో సస్యరక్షణ చర్యలు

**ద్యానవన అధికారి దస్తగిరి**


**రుద్రవరం.పల్లె వెలుగు:**



బొప్పాయి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ఉద్యానవన అధికారి దస్తగిరి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూప్రస్తుతం బొప్పాయి 5,6 నెలల వయసులో ఉంది. పూత మరియు పిందె దశలో ఉందన్నారు. భారీ వర్షలవలన అధిక తేమ, తడి నేల మరియు అనేక శిలీంధ్రాలు వేగంగా పెరగడం వల్ల వేరు కుళ్ళు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలంలో వేరు కుళ్ళు తెగ్గులుకు ప్రధాన కారణాలు వీటి నివారణకుఫైటోఫ్తోరా, పైథియం మరియు ఫ్యూసేరియం వంటి నేల ద్వారా సంక్రమించే శిలీంధ్రాల వల్ల కలుగుతుంది. నేల నీటితో నిండి ఉంటుంది మరియు సరైన డ్రైనేజీ లేకపోవడం వల్ల వేర్లు కుళ్లిపోతాయి. సాధారణ లక్షణాలు :ఆకులు పసుపు రంగులోకి మారుతాయి,రాలిపోతాయి. నల్లగా, దుర్వాసనతో కుళ్ళిన వేర్లు. మొక్కల పెరుగుదల కుంగిపోతుంది, కొన్నిసార్లు చనిపోతాయి. వేర్లు తెగులును ఎలా నివారించాలి :నేల మరియు నీటి నిర్వహణ – నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ మార్గాలను సృష్టించండి. వేర్లు ఉత్తేజపరిచేందుకు పోషకాలు లేదా సూక్ష్మజీవులను ఉపయోగించండి. పై పాటుగా అమైనో , సీవెడ్, కాల్షియమ్ పిచికారీ చేయండి. వేర్లు బలహీనపరిచే రసాయన ఎరువుల (నత్రజని) అధిక వాడకాన్ని నివారించండి. ఫంగస్‌ను నియంత్రణకు తగిన శిలీంద్రనాశకాలను ఉపయోగించండి. పొలం నుండి వ్యాధిగ్రస్తులైన మొక్కల అవశేషాలను తొలగించండి. అసాధారణ లక్షణాల కోసం మొక్కలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు.

# త్వరలో ఆర్డీపి-2 పనులు ప్రారంభం నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ 13న విస్తరణ రహదారి బాధితులతో సమావేశం లి ఆస్తిదారులకు టిడిఆర్ బాండ్లు, నష్టపరిహారంకర్నూలు నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి వద్దేగిరి, ఉస్మానియా కళాశాల మీదుగా బుధవార బ్రిడ్జి వరకు (ఆర్డిపి-2) రహదారి విస్తరణ పనులను త్వరలో ప్రారంభిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహిస్తున్నామని, ప్రభావిత ఆస్తిదారులు ఎక్కడా ఉన్నా సమావేశానికి కావాలని కోరారు. సమస్యలు, సందేహాలను నివృత్తి చేసి, న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే 7 మందికి టిడిఆర్‌లు ఇచ్చామని, ఇప్పటికే దాదాపు 30 మందికి టిడిఆర్‌లు ఇచ్చే ప్రక్రియ వేగంగా జరుగుతోందని, అది పూర్తైన వెంటనే అక్కడ విస్తరణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. భవనాల నష్టపరిహారానికి సంబంధించి ఆస్తి విలువ వివరాలు ఆర్ & బి శాఖ అధికారుల నుండి అందాయని, పరిహారాన్ని సైతం త్వరలో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బాధితులు స్వచ్ఛంద సహకారం అందిస్తే, నగరాభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని కమిషనర్ తెలిపారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
ఆదివారం 11-01-2026

## కలసపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ నిర్లక్ష్యం

### గర్భిణీలను గంటల తరబడి నిరీక్షింపజేసిన అధికారులు



కలసపాడు జనవరి 10 ( పల్లె వెలుగు)

కలసపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మహిళల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చోటుచేసుకుంది. స్కానింగ్ చెకప్‌ల కోసం ఉదయం 11:30 గంటలకు రావాలని గర్భిణీ మహిళలకు ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ, మధ్యాహ్నం 3:30 గంటలు దాటినా సంబంధిత డాక్టర్ గానీ, స్కానింగ్ నిర్వహించే ఇన్‌చార్జి గానీ ఆసుపత్రికి రాకపోవడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది.దూర ప్రాంతాల నుంచి వచ్చిన గర్భిణీలు, వారి కుటుంబ సభ్యులు గంటల తరబడి ఎదురు చూడాల్సి రావడం అమానుషమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సేవల పేరుతో ప్రజలను ఇలా మభ్యపెట్టడం తగదని వారు అంటున్నారు.ఉదయం వచ్చి హాజరు సంతకం చేసి, సాయంత్రం మళ్లీ వచ్చి సంతకం చేసి వెళ్లడానికే లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఇలాంటి నిర్లక్ష్య ధోరణిపై పై అధికారులు తక్షణమే స్పందించి గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు మనస్ఫూర్తిగా వేడుకుంటున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంగా ఉండాల్సిందే తప్ప, బాధలకు కారణం కావద్దని కలసపాడు ప్రజలు కోరుతున్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం









**కర్నూలు రేంజ్ డిఐజి , ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్

:ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి, ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## నేడు ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్‌లి 15 జెసిబిలతో 2వ విడత స్వచ్ఛత పనులులి 3 డివిజన్లలో 100% ఖాళీ స్థలాల శుభ్రతకు ప్రణాళిక**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరంలోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపును మరింత వేగవంతం చేయడమే లక్ష్యంగా ఆదివారం రెండో విడతగా విస్తృత స్వచ్ఛత పనులు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య తనిఖీదారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచే ప్రత్యేక డ్రైవ్‌ను 4వ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 7, 12, 14వ శానిటేషన్ డివిజన్ల పరిధిలోని మొత్తం 127 ఖాళీ స్థలాల్లో 15 జెసిబిల సహాయంతో వంద శాతం పిచ్చి మొక్కలను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. మూడు శానిటేషన్ డివిజన్ల పరిధిలోని ఖాళీ స్థలాలన్నింటినీ శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, అనంతరం ఇతర డివిజన్ల పరిధిలోని పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, కార్యదర్శి నాగరాజు, శానిటేషన్ సూపర్వైజర్ ఎం.శ్రీనివాసరావు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొందరు అసూయతో కలలు కంటున్నారు కానీ..,

## అమరావతి అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు



- విజయవాడ సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- అమరావతిని ఎవరూ అడ్డుకోలేరని, విమర్శలు అర్థరహితమని స్పష్టీకరణ
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యమని, తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా
- తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

# సంవత్సరాలు మారిన క్యాలెండర్లు తిప్పిన ...!!

**తెలంగాణలో దిక్కులేని జాబ్ క్యాలెండర్ ఎవరి పాపం ఎవరి పాలైంది తెలంగాణరాష్ట్రంలో నిరుద్యోగ గళం ఉద్యమాలకు సిద్ధమైన నిరుద్యోగ యువతీ యువకులు తెలంగాణ ఉద్యమ తరహాలో ఉద్యమాలకు శ్రీకారం**

నాగర్ కర్నూల్ ప్రతినిధి/ జనవరి 10 (పల్లె వెలుగు)









ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగాలలో విద్య పరంగా రాజకీయ రంగాలలో సాగునీటి రంగాలలో నీళ్లు నిధులు నియామకాలు అన్ని రంగాలలో వెనుకబడ్డ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం ఉద్యమం చేపట్టిన ఆనాటి ఉద్యమ వీరులు ఉద్యమ నాయకత్వం వహించిన అప్పటి మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత భారత రాష్ట్ర సమితి అధినేత కే చంద్రశేఖర రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం దాదాపు 1200 మంది నిరుద్యోగులు ప్రాణాలు బలిదానం చేసిన నేపథ్యంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర అవశ్యకత నిరుద్యోగుల ఆవేశాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సంగతి అందరికీ తెలిసినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాలు విడదీస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన కూడా నష్టం జరిగిన కూడా ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దక్కింది. కానీ 2014 సంవత్సరంలో ప్రత్యేక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టకుండా తెలంగాణ ఉద్యమం కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి 2014 ఎన్నికల్లో ఆ తర్వాత 2019 ఎన్నికల్లో రెండుసార్లు ఈ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రాన్ని దేశ చిత్రపటంలో ధనిక రాష్ట్రంగా మిగులు రాష్ట్రంగా దేశ చరిత్రలో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రాన్ని అమెరికా తరహాలో అభివృద్ధి చేస్తానని చెప్పిన అప్పటి ముఖ్య మంత్రి కే చంద్రశేఖర రావు పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినప్పటికీ నేటికీ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాలు లేక బిచ్చగాళ్ళ జీవితం గడుపుతున్నారు. మన రాష్ట్రము వస్తే మనకు ఉద్యోగాలు వస్తాయి నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని నమ్మబలికి నట్టేట ముంచిన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపం వల్ల మీ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు వయోపరిమితి ఎక్స్ పైడ్ డేట్ అయిపోతున్నా కూడా ఉద్యోగాలు లేక దిక్కు లేక దిగులు చెందుతున్నారు. గత ప్రభుత్వం రకరకాల మోసాల పేరుతో 10 సంవత్సరాలు కాలం గడిపిన నేపథ్యంలో ఆగ్రహానికి గురైన నిరుద్యోగ యువతీ యువకులతోపాటు రైతులు మహిళలు పెద్ద ఎత్తున 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి మూడోసారి జరిగిన ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దెకు ఎక్కించి తెలంగాణ రాష్ట్రానికి పాలమూరు ముద్దుబిడ్డ నల్లమల్ల టైగర్ ఏనుముల రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. ఈ రాష్ట్రంలో 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక విధానాలను ఆ ప్రభుత్వం పై వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో బలంగా వినిపిస్తూ తాము తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరంలోపు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా ఇప్పటికీ 2023 సంవత్సరం జాబ్ క్యాలెండర్ దిక్కులేదు ఆ తర్వాత 2024 సంవత్సరం వచ్చినా కూడా జాబ్ క్యాలెండర్ అడ్రస్ లేదు కానీ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. 2024లో కూడా ఉద్యోగుల భర్తీ శూన్యం. ఆ తర్వాత కూడా 2025 సంవత్సరం వచ్చినా కూడా జాబ్ క్యాలెండర్ అడ్రస్సు లేదు ఉద్యోగాల నోటిఫికేషన్ దిక్కులేదు తిరిగి 2025 జాబ్ క్యాలెండర్ స్థానంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఆవిష్కరించారు. అప్పటికి కూడా ఉద్యోగాల భక్తి లేదు అయినా 2026 సంవత్సరం వచ్చినా కూడా జాబ్ క్యాలెండర్ ఈ రాష్ట్రంలో ప్రకటించలేదు తిరిగి 2026 సంవత్సరంలో కూడా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించుకొని ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలోఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ క్యాలెండర్ పై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగ యువతీ యువకులను రెచ్చగొట్టి రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ఉద్యోగుల భర్తీ విషయం రెండు లక్షల ఉద్యోగాల హామీ జాబ్ క్యాలెండర్ తో పాటు ఇచ్చిన ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలు ఇతర హామీలు వంటి అంశాలపై ప్రజల్లోకి బలంగా వెళ్లడానికి ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కాలం గడిచినా కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడానికి ప్రధాన కారణం గతంలో ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలన ఇచ్చిన అప్పటి టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఈ రాష్ట్రం పైన 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేశాడని అప్పు తీర్చలేక అవస్థలు పడుతున్నట్లు అయినా కూడా రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నట్లు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా ప్రజలకు లెక్కలతో సహా బయటపెట్టారు. ప్రతినెల ఈ రాష్ట్రానికి 16,500 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అందులో జీతభత్యాలు 6000 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా మిగతా 6,500 కోట్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుకు వడ్డీ చెల్లిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా లెక్కలు చూపించారు. మిగిలిన 4000 కోట్ల రూపాయలతో ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి ఒకసారి ఈ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కానీ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ప్రధాన సమస్యగా ప్రభుత్వాలకు ఎదురైంది.ఏ ప్రభుత్వం వచ్చినా ఏముంది శూన్యం దోచుకో దాచుకో దిగమింగడం లక్షల కోట్ల రూపాయలు సంపాదించుకోవడం తప్ప ఈ రాష్ట్రంలో ప్రధాన సమస్యలు నిరుద్యోగ సమస్యతో పాటు ఉద్యోగాల సమస్య రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు రైతు సమస్యలు. ఇతర అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. అయినా ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత యువకులు 50 నుంచి 60 సంవత్సరాలు వయసు దాటినా కూడా ఇప్పటికీ ఉద్యోగాలు రాక ఆందోళన చెందుతున్నారు. అందుకే ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువత యువకులు రోడ్లపైకి ఉద్యమాలు చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఈ పాపం ఎవరిది గత పాలకులు ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదని తెలంగాణ రాష్ట్రం వస్తే మన ఉద్యోగాలు నిధులు నియామకాలు నీళ్లు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక చిన్న భిన్నంగా ఉందని చెప్పక తప్పడం లేదు. ఇప్పటికే రాష్ట్రంలో విలువైన కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు అమ్ముకున్న కూడా అప్పులు తీరడం లేదు మరోపక్క రిజర్వ్ బ్యాంకు ప్రపంచ బ్యాంకులతో లక్షల కోట్ల రూపాయల అప్పు ఈ ప్రభుత్వం తీసుకున్న కూడా సమస్యలు తీయడం లేదు ఎప్పుడు ఈ రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేస్తారో ఏ ప్రభుత్వం చేస్తుందో ఎవ్వరు చెప్పలేకపోతున్నారు. వెంటనే మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తే తప్ప ఈ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా నిరుద్యోగ యువతీ యువకుల వల్ల ప్రభుత్వాలు కుప్పకూలి పోయే ప్రమాదం లేకపోలేదని చెప్పవచ్చు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# బికెయంయు రాష్ట్ర సదస్సుకు కదిలిన వ్యవసాయ కూలీల దండు

**గూడూరు పల్లెవెలుగు జనవరి 10**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్ సమావేష భావనంలో జరిగిన బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సదస్సుకు తరలివెళ్లడం జరిగింది.ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గం నుండి అధికసంఖ్యలో కదిలారు.కోడుమూరు మండలం నుండి కోడుమూరు,వర్కుర్, కృష్ణపురం,గ్రామాలనుండి వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ నాయకులు తరలివెల్లగా,గూడూరు మండలం లోని గూడూరు,గుడిపాడు,చనుగొండ్ల గ్రామాల గ్రామాల నుండి వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ నాయకులు తరలి వచ్చారు.సి బెళగల్ మండలంలోని పోలకల్ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ నాయకులు తరలివెల్లి రాష్ట్ర సదస్సును జయప్రదం చేశారు.ఏపీ వ్యవసాయ గ్రామశాఖలు గల గ్రామాల నుండే ఆటోలకు బికెఎం యు బ్యానర్లను కట్టుకొని కదిలిరావడం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. నియోజవర్గం నుండి తరలివచ్చిన 60 మంది వ్యవసాకార్మికులతో




పెంచికలపాడు గ్రామ శివార్లల్లో జాతీయ ఉపాధి హామీ చట్టంను తీసేసి జి రాం జి పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులకు రోజుకు కనీస వేతనం రూ 800/ చెయ్యాలని,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు ఉపాధిహామీ పథకం లో పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణ,వ్యవసాయ కార్మికసంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు మునిస్వామి,శేషుకుమార్, సిపిఐ మండల కార్యదర్శి రాజు,ఏఐటియుసి మండల నాయకులు రాముడు,




ఓబులేసు, విగ్నేష్, బెళగల్ హమాలీ సంఘం నాయకులు శేషు, పక్కీరన్న,వర్కుర్ కార్యదర్శి మునిస్వామి, గోవిందు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొళాయిల రాముడు,అలీసా, రుద్రప్ప, రామాంజనేయులు గోవిందు, ఈశ్వరయ్య ఆచారి, పెద్దయ్య, శ్రీనివాసులు, బుగిడే కృష్ణ, సులోచనమ్మ, నాగేష్, మురళి, గూడూరు ఏపీ లక్ష్మన్న, బాలు, శరత్, గిరి,జెట్ శ్రీను,వీరేంద్ర,రామాంజి, నాగరాజు,చనుగొండ్ల గ్రామ నాయకులు అది,బాలు, రామాంజి, రహిమాన్ గుడిపాడు నాయకులు దస్తగిరి, నడిపన్న, సురేష్, పోలకల్ నాయకులు హనుమంతు, రాజు, రవి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సెల్ఫీతో గచ్చిబావికి మహార్దశ

**కల్వకుర్తి జనవరి 10 పల్లె వెలుగు దినపత్రిక:**




కల్వకుర్తి పట్టణంలో రఘుపతి పేట రోడ్డు లో ఉన్న దాదాపు 450 ఏళ్ల చారిత్రక గచ్చిబివి పునరుద్ధరణకు ముందు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గచ్చుబావి వద్ద సెల్ఫీ ఫోటో తీసుకున్నారు. గచ్చు బావి కోనేరు పునరుద్ధరణ , కూడికతీత చేపట్టేందుకు రూ. 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి, పనులను పూర్తి చేయడం జరిగింది. గచ్చు బావి కాలక్రమమైన శిథిలావస్థకు చేరి ముళ్ళపదలు, చెత్త చెదారం, వ్యర్థాలతో నిండిపోయింది. బావిలో నిల్వ నీరు కలుషితమై పూడికతో కప్పుకుపోవడంతో రూపురేఖలు మారిపోయాయి. కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఈ బావి మళ్లీ పచ్చటి ఆకులతో నింపబడి అంద హీనంగా మారింది. 200 నుంచి 280 అడుగుల లోతుగల ఈ పురాతన బావిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో కొంతమంది యువకులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే సెల్ఫీతో యువకులంతా మమేకమై పూడికతీత పనుల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ , నాయకులు మబ్బు రామరాజు, ఇతర ప్రజాప్రతినిధులు, మహిత యశోద హాస్పిటల్ వైద్యులు యశోద శివరాం , మరియు కల్వకుర్తి పట్టణ యువకులు పాల్గొని గచ్చు బావికి పూర్వవైభం తీసుకురావడం హర్షించదగ్గ విషయమని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీశైలంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం జనవరి 10 (పల్లె వెలుగు ):**

శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) వసుధకుందుర్తి నృత్యాల డాన్సు అకాడమీ, హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో గణపతి తాళం, శివాష్టకం, ఓం నమశ్శివాయ, అయిగిరినందిని తదితర గీతాలకు షణ్ముఖశ్రీ, ధాత్రి తదితరులు నృత్యప్రదర్శన చేశారు.రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ వైష్ణవి నాట్యశాల ట్రస్ట్, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రంలి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# రోడ్డు భద్రత ప్రమాణాలు ,ట్రాఫిక్ నిభందనలు పాటించండి

**-నంద్యాల పట్టణంలోని ఎన్జీవోఎస్ కాలనీ నందు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకునంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ సూచనలతో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యాక్రమాలను ఏర్పాటు చెయ్యడతో పాటు ఎం.వి(మోటార్ వెహికల్ )చట్టాన్ని కఠినంగా అమలు చేయడం మరియు జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను( బ్లాక్ స్పాట్ ) గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు అనగా స్పీడ్ బ్రేకర్స్ ను ,స్టాపర్స్ బోర్డ్స్ ను ,రేడియం స్టికర్స్ ను ,డేంజర్స్ సిగ్నల్ ను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమలో భాగంగా నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా నంద్యాల కర్నూల్ నేషనల్ హైవేలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో ( బ్లాక్ స్పాట్ ) నేషనల్ హైవే అథారిటి వారి సహకారంతో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వాహనాల వేగాన్ని తగ్గించడం కొరకు




స్టాపర్స్ బోర్డ్స్ ను మరియు రేడియం స్టికర్స్ ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. అనంతరం నంద్యాల పట్టణ కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీ నందు విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు ప్రతి ఒక్కరూ వాహనాలు నడుపునప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపరాదని అవగాహన కల్పించడం జరిగింది. పోలీసు అధికారుల సూచనలు 1.“ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి శిరో భారం కాదు.. రక్షణ కవచం2.డ్రైవింగ్ చేసేటపుడు వాహన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఎప్పుడూ దగ్గర



ఉంచుకోవాలి.3.సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు.4.మైనర్ డ్రైవింగ్ చేయరాదు.5.మద్యం సేవించి వాహనాలు నడపరాదు.6.రాంగ్ రూట్స్ లో ప్రయాణించరాదు.7.వాహనాలను కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి.8..త్రిబుల్ రైడింగ్ చేయడం ప్రమాదకరం.9.వేగం కన్నా ప్రాణం మిన్న‘ అన్న సూత్రాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి10.“ రోడ్డు దాటే సమయంలో రెండు వైపులా గమనిస్తూ, అప్రమత్తంగా ఉంటూ దాటాలి. 11.ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలు పాటించేలా ట్రాఫిక్ సిఐ చాంద్ భాష అవగాహన కల్పించడం జరిగింది.

# సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఎద్దుల పోటీలకు 30,వేలు ఆర్థిక విరాళం అందజేసిన తాటికొండ బుగ్గరాముడు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవలాపురం గ్రామం నందు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తారు.అదే విధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అందరూ కలిసి బండి ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,యూనిట్ ఇంచార్జి మరియు బేడ బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు ని ఆహ్వానించారు.ఆయన వారి ఆహ్వానాన్ని స్వీకరించి ఈ కార్యక్రమానికి తప్పక హాజరు అవుతాను అని చెప్పారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మరియు స్థానిక న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ ఎం డి.ఫరూక్ ఆదేశాల మేరకు పెద్ద దేవలాపురం గ్రామస్తులకు తనవంతుగా ఎద్దుల పోటీలకు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద దేవలాపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, విష్ణుశర్మ, సత్యనారాయణ, టీచర్ రామారావు, ఎల్లస్వామి, భూమా గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమా షేక్ జయంతి వారోత్సవాలు“

**ఆదోని పల్లె వెలుగు జనవరి 10**

ఈరోజు మున్సిపల్ హైస్కూల్ నందు ఈ దేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రి బాయి పూలే వారి స్నేహితులు ఫాతిమా షేక్ జయంతి వారోత్సవాలు ముగింపు లో భాగంగా నా బి టి ఏ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు భాస్కర్ అధ్యక్షతన చదువుల తల్లి క్రాంతి జ్యోతి, మరియు మెదటి ముస్లిం, విద్యార్థి, ఉపాధ్యాయులు షేక్ ఫాతిమా ల 195 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ రావడం జరిగింది ఆయన మాట్లాడుతూ సావిత్రి భాయి పేద మహిళల బతుకులు బాగు కోసం ఆనాడే వారు తమ జీవితాంతం మనువాదులతో పోరాటం చేసి మహిళల విద్యాలయాలు స్థాపించిన దీశాలులు సావిత్రి భాయి పూలే, ఫాతిమా షేకులూ అని కొనియాడారు వీరి కృషి ఫలితంగా ఈనాడు మనము సుఖాలు




అనుభవిస్తునాము అని బి టి ఏ అధ్యక్షులు రామశేషయ్య అన్నారు విద్యను ఈ పాలకులు కార్పొరేట్లకు, ప్రవేట్ వారికి అమ్మాచుస్తునారు అని దీని వల్ల రాష్ట్రములో, దేశంలో అప్పటికి, ఇప్పటికి ఏ మాత్రం తేడా లేదాన్నారు కాబట్టి ఇలాంటి మహానుభావురాళ్ళను స్ఫూర్తిగా తీసుకోని మన హక్కులతో పాటు, సౌకర్యాల కోసం నిరంతరం




పోరాటం చేస్తుందన్నారు అలాగే ఇటువంటి మహనీయుల కలలు నెరవేరాలని ఆవిదంగా విద్యారంగాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నందీశ్వరుడు,కేశన్న, శ్రీనివాసులు,మహిళా కార్యదర్శి అనిత, లలిత, యశశ్విని, అమృత, పూజ, రూప రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆశీర్వాదంతో గ్రామాలు సుభిక్షం

**వెల్దండ జనవరి 10 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండలం చెరుకూరు గ్రామంలో జరిగే శ్రీశ్రీ ఈదమ్మ మాంధాత మాతంగి బ్రహ్మోత్సవముల వాల్ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీర్వాదంతో గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు డా. పత్య నాయక్ చెర్కూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ చెర్క కొండల్, నరసింహ, రమేష్, గుత్తి బాలస్వామి, దేరంగుల వెంకటేష్, మున్సిపాలిటీ కార్యదర్శి శివ కుమార్, సైదులు గౌడ్, నాగిళ్ళ జగన్, అమృతమ్మ ,కళావతి ,భారతమ్మ, కృష్ణయ్య ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## పత్తికొండలో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఏర్పాటు




ఆదోని పల్లె వెలుగు జనవరి 10

పత్తికొండలో ఆదోని జిల్లా సాధన జేఏసి ఏర్పాటు చేసిన నూర్ అహ్మద్. కన్వీనర్ గా బురుజుల నాగభూషణం ఎన్నిక. ఈరోజు పత్తికొండ పట్టణంలోని సాయిబాబా ఆలయం ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి ఆదోని జిల్లా సాధన జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో పత్తికొండ పట్టణ మరియు నియోజకవర్గ ప్రముఖులు పాల్గొని ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి ప్రసంగించారు. ఆదోని జిల్లా సాధన ఉద్యమాన్ని పత్తికొండలో బలంగా తీసుకెళ్లాలని వక్తలందరూ తీర్మానించారు. ఈ సందర్భంగా కమిటీ ఏర్పాటు చేసుకొని సోమవారం నుండి దీక్షలు ప్రారంభించాలని జెఏసి తీర్మానించింది. సోమవారం నుండి దీక్షలు ప్రారంభం. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన జేఏసి నాయకులు నూర్ అహ్మద్, సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.రామచంద్రయ్య, మాదాసి,మాదారి కురువ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు గురజాల నాగభూషణం, క్రైస్తవ సంఘాల నాయకులు మరియు థామస్ మరియు బీసీవై నాయకులు నరేంద్ర యాదవ్, టీచర్ నాయని లక్ష్మన్న, లోక్ సత్తా జయరాముడు, జేఏసీ నాయకులు అయ్యాళప్ప,కోదండ, దస్తగిరి నాయుడు, రాయచూర్ రామకృష్ణ, వీరభద్ర స్వామి సంగాల వెంకటేశు, వర్ల మోహన్, మంకె లక్ష్మణ్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ఖర్చులకు సర్పంచ్ సహాయం



వెల్దండ జనవరి 10 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తాంద్ర మిద్దె పెంటయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3 వేలు, తగుళ్ల అంజి మాస్టర్ రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు ఉడుత శివా యాదవ్, మార్కండేయుడు, శ్రీను, ఠాగూర్, అర్జున్, భరత్, వరుణ్, కృష్ణయ్య, మల్లేష్, ఆంజనేయులు, సైదులు, సైదయ్య, సాయి డాన్, డీలర్ వెంకటయ్య, బాలస్వామి, యాదగిరి, కొండల్, రమేష్, జగన్, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం



వెల్దండ జనవరి 10 పల్లె వెలుగు దినపత్రిక:

మండలం లోని సిలోనిబండ తాండ గ్రామ పంచాయతీకి చెందిన పోషమ్మ తాండకు చెందిన రాత్లావత్ దామ్ల గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. శనివారం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ రూ. 5 వేలు, అల్లం తోట బావి తండా సర్పంచ్ రోజా అరుణ్ నాయక్ రూ. 5 వేలు, సిలోన్ బండ తండా సర్పంచ్ లక్ష్మీ పతి నాయక్ రూ. 5 వేలు, మాజీ ఎంపీటీసీ కాడు రామ్ నాయక్ రూ. 2 వేల రూపాయలు , మాజీ సర్పంచ్ మణిపాల్ రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ, సిలోన్ బండ తండా ఉప సర్పంచ్ రాత్లావత్ ప్రియాంక, అజిత్ నాయక్, రమేష్ నాయక్, యాదగిరి, టి. వెంకటయ్య, వగ్గు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేయుచున్నటువంటి ప్రభుత్వ న్యాయవాది అయినటువంటి ఎలమంచిలి బాలాజీ



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 10

ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ ని సందర్శించి బార్ సభ్యులందరినీ కలిసి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశాడు అదేవిధంగా తాను బార్ కౌన్సిల్ మెంబర్గా ఉంటే ఎలాంటి పనులు చేస్తాను న్యాయవాదులకు సవివరంగా వివరించడం జరిగినది అదేవిధంగా న్యాయవాదులకు ఎదుర్కొన్నటువంటి కష్టాలను నష్టాలను పరిష్కరిస్తారని న్యాయవాదులకు కావలసినటువంటి అన్ని అవకాశాలు సహాయ సహకారాలు అందిస్తానని ఎల్లవేళలా న్యాయవాదులు అందరికీ అందుబాటులో ఉంటానని ఇక్కడికి వచ్చిన న్యాయవాదులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని ఈ కార్యక్రమంలో పాల్గొని సభకు అధ్యక్షత వహించినటువంటి ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రసీదుల్లా ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ సభ్యులను ఎలమంచిలి బాలాజీ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ ఆనంద్ కోశాధికారి మురళీకృష్ణ మరియు ఇతర న్యాయవాదులు ప్రసాద్ ఏసోబు నారాయణ ఎస్సై బాబు దామోదర రెడ్డి మరియు జగన్నాథ రెడ్డి రంగనాథ్ ఇతర న్యాయవాదులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు.

# తెలంగాణ ఉద్యమ కారుల హామీలను వెంటనే అమలు చేయాలి

ఉద్యమకారులు సంఘటితంగా పోరాడాలి
టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం
టి యు జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాం రెడ్డి

జనవరి 10 (పల్లె వెలుగు):

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమకారులు సంఘటితంగా పోరాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జెఏసి జిల్లా ఇంచార్జీ పిడమర్తి లింగయ్య అధ్యక్షతన రాష్ట్ర మహాసభ జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరుల త్యాగాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని ఏ ఒక్కరి వలనో ఏర్పాటు కాలేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమకాలకు సంక్షేమ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు



వెంటనే అమలు చేయుటకు ప్రభుత్వం కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మంది అమరులైతే 400 మందినే గత ప్రభుత్వం ఆదుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని పేర్కొన్నారు. ఉద్యమకారుల హామీలను అమలు చేయకపోతే అసెంబ్లీ ను ముట్టడించాలని హెచ్చరించారు.తెలంగాణ సాయుధ పోరాటం తరహాలో ఉద్యమించాలని తెలంగాణ ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను జంగు సిపాయి ఉద్యమకారులుగా గుర్తించాలని, ఉద్యమకారులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశ ఉపా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్యాంశంను చేర్చాలని, మారోజు వీరన్న స్మృతి వనంను ఏర్పాటు చేయాలని, కేజీ నుంచి కేజీ వరకు ఉచిత విద్య, వైద్యం ను, ఖాయిలపడ్డ పరిశ్రమలను పునరుద్ధరించాలని మహాసభలో తీర్మానించారు. కార్యక్రంలో టి యు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కంచర్ల బద్రి, చారువాక, జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి, తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి, తెలంగాణ ఉద్యమ కారులు చెరుకు సుధాకర్, బహుజన గాయకురాలు విమలక్క, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి,సిఇవో తాడోజు శ్రీకాంత్ రాజు, డాక్టర్ పృథ్వి రాజ్ యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు కె, ధర్మార్జున్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, ఆరాధ్య పౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్, ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర కన్వీనర్ బాకారం లావణ్య, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు, ఉద్యమకారుల జెఏసి నాయకురాలు గోనె విజయ, కట్ట రాజన్న, యూసుఫ్ షరీఫ్, దయాకర్, ఎస్ కే సయ్యద్, గాయకులు దరువు అంజన్న,సురేష్ మహాజన్,సుక్క రామనర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలి

–ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసే మోదీ చర్యలను వ్యతిరేకించండిడిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యపిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు

జనవరి 10 (పల్లె వెలుగు ):




ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను రద్దు చేసి జి రాం జి 2025 పేరుతో 197 బిల్లును తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని, పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు అన్నారు.శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్వతంత్ర పోరాటంలో అహింసా మార్గంలో పోరాటం చేసి సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ పాలనపై పోరాటం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి విజి రాంజీ అనే కొత్త పేరు పెట్టడమే కాకుండా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతీసే విధంగా చేస్తూ బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని అన్నారు.యూపీఏ ప్రభుత్వంలో సోనియాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వలసలు పోకుండా, వారు నివసించే గ్రామంలోనే పని కల్పించే విధంగా పార్లమెంట్లో చట్టం చేసి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసే విధంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొని వచ్చిందని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60శాతం రాష్ట్రం 40శాతం నిధులు భరించాలనే మార్పులు చేయడం వల్ల ఈ పథకాన్ని రాష్ట్రాలకు భారంగా మారి రద్దు చేసే అవకాశం ఉందని అన్నారు. కార్పొరేటు సంస్థలకు మేలు చేసే విధంగా గ్రామీణ కూలీలు పట్టణాలకు వలస పోయే విధంగా కేంద్రం పథకంలో మార్పులు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పిసిసి ఆదేశాల మేరకు ఈనెల 20 నుంచి మోడి ప్రభుత్వం యొక్క కుట్రలకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లాలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాన్ని తిరిగి తీసుకొని వచ్చేవరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అంజలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, నల్గొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు,అక్కినపల్లి జానయ్య, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ధారవత్ నాగు నాయక్, చిరివేళ్ళ శబరి, సాజిద్ నీడ్స్, రాపర్తి నాగరాజు, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# దావోస్ వేదికగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్

**-ప్రపంచ పెట్టుబడిదారులకు క్యూర్‌ప్యూర్‌రేర్ ప్రణాళికల పరిచయం-మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యంతో ముందుకు తెలంగాణ- పెట్టుబడి ఒప్పందాల అమలుపై ముఖ్యమంత్రి సమీక్షదావోస్**



**హైదరాబాద్, జనవరి 10 (పల్లె వెలుగు):**
రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా, దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు2026 వేదికపై తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్దేశించారు. ఈ విజన్‌కు అనుగుణంగా రూపొందించిన క్యూర్, ప్యూర్, రేర్ ప్రణాళికలను గ్లోబల్ పెట్టుబడిదారుల ముందు ఉంచాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన రెండేళ్లలో దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణకు లభించిన పెట్టుబడి హామీలు, ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. అలాగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్2025లో ఆకర్షించిన పెట్టుబడులు ప్రస్తుతం ఏ స్థాయిలో అమలవుతున్నాయన్న అంశాలపై అధికారులతో విస్తృత చర్చ జరిపారు. పెట్టుబడుల భూమి స్థాయి అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణకు ఇప్పటికే ఉన్న బలాలు, మౌలిక వసతులు, మానవ వనరులను మరింత సమర్థంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మూడు అంచెల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసేలా రూపొందించిన క్యూర్, ప్యూర్, రేర్ ప్రణాళికలను తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్ వేదికగా ప్రపంచ దేశాల పెట్టుబడిదారులకు వివరించనుందని తెలిపారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు."సంభాషణ ఆత్మ" అనే భావనతో జనవరి 19 నుంచి 23 వరకు దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు2026ను దృష్టిలో పెట్టుకుని, గతంలో పెట్టుబడిదారులతో చేసుకున్న ఒప్పందాలను పునఃసమీక్షించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అమలులో ఏవైనా సమస్యలు లేదా అడ్డంకులు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ పత్రంలో పొందుపరిచిన ఆర్థిక వృద్ధి ప్రణాళికలను ప్రపంచ పెట్టుబడిదారులకు సమర్థంగా చేరవేసేలా ప్రతినిధి బృందం విస్తృత స్థాయి సమావేశాలు, చర్చలు నిర్వహించనుందని వెల్లడించారు.

# కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

**-హార్వర్డ్ విశ్వవిద్యాలయ ఇండియా సదస్సులో ప్రసంగించనున్న కేటీఆర్**

**-తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంపై ప్రపంచ వేదికలో చర్చ**

**-ఫిబ్రవరి 14, 15 తేదీల్లో సదస్సు నిర్వహణ**



**హైదరాబాద్, జనవరి 10 (పల్లె వెలుగు):**
తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా పనిచేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి కేటీఆర్ కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం లభించింది. అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించనున్న 23వ ఇండియా సదస్సులో ప్రసంగించాల్సిందిగా నిర్వాహకులు కేటీఆర్‌ను ఆహ్వానించారు."మన ఊహించుకుంటున్న భారత్" అనే భావనతో ఈ సదస్సును ఫిబ్రవరి 14, 15 తేదీల్లో హార్వర్డ్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ వేదికపై తెలంగాణ అభివృద్ధి నమూనా, పరిపాలనలో సాంకేతిక వినియోగం, పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామిక విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై కేటీఆర్ ప్రసంగించనున్నారు.గతంలోనూ పలు అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ ప్రగతిని వివరించిన కేటీఆర్, ఈ సదస్సు ద్వారా భారత్ భవిష్యత్ దిశ, యువత పాత్ర, ఆవిష్కరణలు, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలపై తన ఆలోచనలను ప్రపంచ మేధావులతో పంచుకోనున్నారు. ఇది తెలంగాణకు మరోసారి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చే అవకాశంగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ ఇండియా సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా విద్యావేత్తలు, విధాన నిర్ణేతలు, పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు హాజరుకానున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేదికపై కేటీఆర్‌కు లభించిన ఆహ్వానం తెలంగాణ అభివృద్ధి ప్రయాణానికి ప్రపంచ స్థాయిలో లభించిన గౌరవంగా భావిస్తున్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా? అప్రమత్తంగా ఉండండి

**-పండుగ వేళ ఇళ్ల భద్రతపై పోలీసుల హెచ్చరికనిర్లక్ష్యం వద్దు**

**ముందస్తు జాగ్రత్తే రక్షణ**



**హైదరాబాద్, జనవరి 10 (పల్లె వెలుగు):**
సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే వారు ఇంటి భద్రత విషయంలో ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు సూచించారు. పండుగ వేళ తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని దొంగలు కాపుకాస్తారని వి.సి. సజ్జనార్ హెచ్చరించారు. ప్రయాణానికి ముందు ఇంటిని సురక్షితంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. నగదు, బంగారు ఆభరణాలను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పండుగకు వెళ్లుతున్నామని తెలిపే వివరాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవద్దని తెలిపారు. అలాంటి సమాచారం దొంగలకు సంకేతంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఇంటి తాళం వేసి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అవసరమైతే పరిసరాలపై నిఘా పెంచేలా సహకరించాలని కోరారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి కనిపిస్తే వెంటనే అత్యవసర పోలీసు సేవలను సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత అని స్పష్టం చేసిన సజ్జనార్, అందరూ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జాగ్రత్తే నిజమైన భద్రత అని ఆయన సందేశం ఇచ్చారు.

# అలా చేస్తే ట్రంప్‌కు కూడా మద్దతిస్తా: ఉద్ధవ్ థాకరేతో పొత్తుపై రాజ్ థాకరే కీలక వ్యాఖ్యలు




**పల్లె వెలుగు జనవరి 10**
తనకు రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్న రాజ్ థాకరేలక్ష్యాన్ని చేరుకోవడానికి ఎవరితోనైనా కలిసి నడుస్తానని వెల్లడిమరాఠీ అంశమే ఉద్ధవ్ థాకరేతో పొత్తుకు కారణమని స్పష్టీకరణమహారాష్ట్ర, మరాఠీ భాషాభివృద్ధికి సహకరిస్తే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సైతం మద్దతు ఇవ్వడానికి వెనుకాడబోనని మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ థాకరే స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు తనకు ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు. దాదాపు ఇరవై సంవత్సరాల తర్వాత బీఎంసీ ఎన్నికల కోసం ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), ఎంఎన్ఎస్ కలిసి పనిచేయనున్నాయి.ఈ నేపథ్యంలో రాజ్ థాకరే ఆంగ్ల మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, మరాఠీ ప్రజల సంక్షేమం, మరాఠీ భాష పరిరక్షణ, బలమైన మహారాష్ట్ర అనే అంశాలు తనకు అత్యంత ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ లక్ష్యాలను సాధించడానికి ఎవరితోనైనా కలిసి పనిచేస్తామని ఆయన అన్నారు. మరాఠీని శాస్త్రీయ భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, భాష పరిరక్షణ, అభివృద్ధి కోసం ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదని ఆయన విమర్శించారు.ఉద్ధవ్ థాకరే పార్టీతో పొత్తు గురించి స్పందిస్తూ, మరాఠీ అంశమే తమ మధ్య పొత్తుకు ప్రధాన కారణమని రాజ్ థాకరే వెల్లడించారు. మహారాష్ట్రను బలోపేతం చేయడానికి ట్రంప్ వంటి వ్యక్తికి కూడా మద్దతు ఇవ్వడానికి తాను సంకోచించనని ఆయన నొక్కి చెప్పారు. ఎన్నికలల్లో ఓడిపోయినప్పటికీ, మరాఠీ గుర్తింపు కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నానని ఆయన తెలిపారు. బాల్ ఠాక్రే అందించిన విలువలకు కట్టుబడి ఉన్నానని, తనను 'కట్టర్ మరాఠీ' అని పిలుస్తారని, ఆ విషయంలో తాను ఎప్పటికీ వెనక్కి తగ్గబోనని రాజ్ థాకరే తేల్చి చెప్పారు.

# ఎమ్మిగనూరు జిల్లా సాధన 7రోజుకు చేరిన దీక్షలు

**రోజురోజుకీ పెరుగుతున్న ప్రజాసంఘాల సంపూర్ణ మద్దతు ప్రభుత్వం స్పందించకపోతే జేఏసీ ఆధ్వర్యంలోభవిష్యత్ కార్యాచరణ ఏపీ ఎంఆర్పిఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కృప ఆధ్వర్యంలో భారీ మద్దతు**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 10**
ఎమ్మిగనూరు నియోజకవర్గం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మిగనూరు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఏడవ రోజు నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. రోజు రోజుకి సంపూర్ణంగా ప్రజా మద్దతు పెరుగుతుంది. ఈరోజు ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంపూర్ణ మద్దతును తెలియజేసి దీక్షకు సంఘీభావం తెలపడం జరిగింది. స్థానిక ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో టైర్లకు నిప్పు పెట్టి నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఎమ్మిగనూరు జిల్లా ని ప్రకటించాలని జేఏసీ తరపున డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్ కార్యక్రమం ప్రకటించి ప్రభుత్వంపై నిరసన ఆందోళన లు భారీ ఎత్తున చేపడుతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు సంపూర్ణంగా ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీకి మద్దతు తెలిపి స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొనాలని జేఏసీ నాయకులు తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఇక రోడ్లపై ప్రజాప్రతినిధులను తిరగనివ్వమని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చిన్ని ప్రసాద్ చార్లెస్ కృపాకర్ బతుకమ్మ గోవిందమ్మ మహిళలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు నుండి గూడూరు కు వెళ్లే రోడ్డు డబల్ రోడ్డు వేయాలి

**విద్యార్థి సంఘాల డిమాండ్**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 10**
ఎమ్మిగనూరు నుండి గూడూరుకి వెళ్లే గుంతలు గుంతలు పడ్డ రహదారిని డబల్ రోడ్డు వేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ఆఫ్రిద్ రఘునాథ్ కృష్ణ ఖాజా ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి గూడూరు వైపు కర్నూలుకు వెళ్లేటటువంటి రహదారి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారిందని రోడ్డు వేసి దాదాపుగా నాలుగేళ్లు పైగానే గడవడం జరుగుతుంది అన్ని అప్పటినుండి ఇప్పటివరకు అడపాదడపా మరమ్మత్తులు వేస్తూ కాంట్రాక్టర్లు ప్రభుత్వం ఆ రోడ్డుకి కేటాయించినటువంటి నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందని వారు వేసినటువంటి ప్యాచీలు కనీసం రెండు లేదా మూడు నెలల లోపే భారీగా గుంతలు పడడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిసర ప్రాంత గ్రామాలు ప్రజలు ప్రమాదాలతో అత్యవసర పరిస్థితుల్లో ఎమ్మిగనూరు పట్టణానికి చేరాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చేటటువంటి పరిస్థితి కనబడుతుంది ఇదే కాకుండా రోడ్లు గుంటలు గుంటలుగా పడడం వలన ఉదయం 7 8 గంటలకు రావాల్సినటువంటి బస్సులు కూడా 10 11 గంటలకు రావడం వలన విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారని వారు అన్నారు కావున అధికారులు దీనిపైన స్పందించి టూ డబుల్ రోడ్డుగా వేసే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటా మని వారు హెచ్చరించారు.

# గిరిజనులకు నెలలో ఒకరోజు వైద్య సేవలందించండి



**సర్పవరం జంక్షన్, జనవరి 10 పల్లె వెలుగు**
ప్రపంచంలోనే అత్యంత నిష్ణాతులైన వైద్యులు కాకినాడ రంగరాయ వైద్యకళాశాల సొంతం. ఆర్ఎంసీ కాకినాడకే గర్వకారణం.. గ్రామీణ గిరి జనులకు నెలలో ఒకరోజు వైద్య సేవలు, వైద్య శిబిరాలు నిర్వహించాలని డాక్టర్లను కోరుకుంటు న్నా అంటూ డిప్యూటీ సీఎం పవగిరిజనులకు నెలలో ఒకరోజు వైద్య సేవలందించండివేదికపై మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్‌ఆర్ఎంసీ కాకినాడకే గర్వకారణండిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌సర్పవరం జంక్షన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే అత్యంత నిష్ణాతులైన వైద్యులు కాకినాడ రంగరాయ వైద్యకళాశాల సొంతం. ఆర్ఎంసీ కాకినాడకే గర్వకారణం.. గ్రామీణ గిరి జనులకు నెలలో ఒకరోజు వైద్య సేవలు, వైద్య శిబిరాలు నిర్వహించాలని డాక్టర్లను కోరుకుంటు న్నా అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
ఆదివారం 11-01-2026

## సీఎం చంద్రబాబును కలిసిన ప్రకృతి వైద్య నిపుణుడు మంతెన



**పల్లె వెలుగు, జనవరి 10**

ఏపీ ప్రభుత్వ ప్రకృతి వైద్య సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజుసీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలురెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న మంతెనయోగా, ప్రకృతి వైద్యంపై ప్రభుత్వానికి సలహాలు అందించనున్న వైనంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకృతి వైద్య సలహాదారుగా ఇటీవల నియమితులైన ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు శనివారం నాడు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసిన ఆయన, తనకు సలహాదారుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంతెన సత్యనారాయణ రాజుకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రకృతి వైద్య రంగంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకున్న అనుభవాన్ని వినియోగించుకోవాలని భావించిన ప్రభుత్వం, ఆయన్ను రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ డిసెంబర్ 29న అధికారికంగా ఉత్తర్వులు (జీవో) జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, డాక్టర్ రాజు రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు.రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన విధానాలపై ప్రభుత్వానికి డాక్టర్ రాజు సలహాలు, సూచనలు అందించనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి సిద్ధమైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై విస్తృతంగా ప్రచారం చేస్తూ మంతెన సత్యనారాయణ రాజు విశేష ప్రజాదరణ పొందారు. ఆయన అమరావతి సమీపంలో 'మంతెన ఆరోగ్యాలయం' పేరుతో ప్రకృతి చికిత్సాలయం, పరిశోధన కేంద్రాన్ని కూడా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## ఆందోళనకారులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన ఇరాన్ ప్రభుత్వం




**పల్లె వెలుగు, జనవరి 10**

ఇరాన్‌లో ఆర్థిక సంక్షోభం... తీవ్ర స్థాయిలో నిరసనలుఆందోళనకారులకు మరణశిక్ష తప్పదని ప్రభుత్వ హెచ్చరికకొనసాగుతున్న అణచివేత.. ఇప్పటికే 72 మందికి పైగా మృతిశాంతియుత నిరసనకారులపై హింస వద్దంటూ ఇరాన్‌కు అమెరికా వార్నింగ్దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, టెలిఫోన్ సేవల నిలిపివేతఆర్థిక సంక్షోభంతో అట్టుడుకుతున్న ఇరాన్‌లో నిరసనలు మరింత తీవ్ర రూపం దాల్చాయి. గత రెండు వారాలుగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలను అణచివేసేందుకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. నిరసనల్లో పాల్గొన్న వారికి మరణశిక్ష తప్పదని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది.ఆందోళనకారులను దేశ శత్రువులుగా పరిగణిస్తామని, వారిపై దేశద్రోహం, అభద్రత సృష్టించడం వంటి అభియోగాల కింద మరణశిక్ష విధిస్తామని ఇరాన్ అటార్నీ జనరల్ మొహ్మద్ మోవాహెది ఆజాద్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి దయ చూపబోమని ఆయన తేల్చిచెప్పారు. ఈ అణచివేత చర్యలకు సుప్రీం లీడర్ కూడా మద్దతు పలికారు. నిత్యావసరాల ధరల పెరుగుదల, కరెన్సీ విలువ పతనం కావడంతో ఇరాన్ ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. భద్రతా బలగాల చర్యల కారణంగా ఇప్పటివరకు కనీసం 72 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని మానవ హక్కుల సంస్థలు చెబుతున్నాయి. అయితే మృతుల సంఖ్య 200 దాటవచ్చని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ప్రభుత్వం ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలను నిలిపివేయడంతో వాస్తవ పరిస్థితులు బయటకు తెలియడం లేదు.మరోవైపు, ఇరాన్ ప్రభుత్వ వైఖరిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. శాంతియుత నిరసనకారులపై హింసకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. "అధ్యక్షుడితో (ట్రంప్ తో) ఆటలాడొద్దు" అంటూ అమెరికా విదేశాంగ శాఖ కూడా ఇరాన్ కు గట్టి వార్నింగ్ ఇచ్చింది. ప్రజాగ్రహం పెరుగుతుండగా, ప్రభుత్వం అణచివేతను తీవ్రతరం చేయడంతో ఇరాన్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# గుండె ఆపరేషన్లకు టైమ్ ముఖ్యమా?

# కొత్త అధ్యయనంలో కీలక విషయాలు!


**పల్లె వెలుగు, జనవరి 10**




మధ్యాహ్నం వేళల్లో చేసే గుండె సర్జరీలతో మరణాల ముప్పు ఎక్కువఉదయం పూటతో పోలిస్తే 18 శాతం అధిక ముప్పు ఉన్నట్టు వెల్లడిశరీర గడియారం (బాడీ క్లాక్) ప్రభావమే కారణమని అంచనావ్యక్తుల బాడీ క్లాక్‌కు అనుగుణంగా సర్జరీలు చేస్తే మేలని సూచనగుండెకు చేసే ఆపరేషన్ల విషయంలో సమయం కూడా కీలక పాత్ర పోషిస్తుందని ఓ కొత్త అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా ఉదయం ఆలస్యంగా, లేదా మధ్యాహ్నం ప్రారంభించే సర్జరీల వల్ల గుండె సంబంధిత మరణాల ముప్పు ఎక్కువగా ఉంటుందని తేలింది. యూకేలోని మాంచెస్టర్ యూనివర్సిటీ పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు.ఇంగ్లండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన 24,000 మందికి పైగా రోగుల డేటాను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించారు. ఉదయం త్వరగా (7:00 నుంచి 9:59 గంటల మధ్య) చేసే సర్జరీలతో పోలిస్తే, ఉదయం ఆలస్యంగా మొదలుపెట్టే సర్జరీల వల్ల గుండె సంబంధిత కారణాలతో మరణించే ప్రమాదం 18 శాతం ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. అయితే, సర్జరీ తర్వాత వచ్చే సమస్యలు, తిరిగి ఆసుపత్రిలో చేరడం వంటి వాటిపై సమయం ప్రభావం చూపలేదని స్పష్టం చేశారు.మన శరీరంలోని కణాలు, అవయవాల్లో 24 గంటల జీవ గడియారం (బాడీ క్లాక్) పనిచేస్తుంటుంది. దీని ప్రభావమే సర్జరీ ఫలితాలపై పడుతోందని పరిశోధకులు భావిస్తున్నారు. అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ గారెత్ కిచెన్ మాట్లాడుతూ.. "ఈ ముప్పు గణాంకాల పరంగా ముఖ్యమైనదే అయినా, ప్రమాదం తక్కువే. చాలా మందిపై దీని ప్రభావం ఉండకపోవచ్చు. అయినప్పటికీ, రోగులకు సాధ్యమైనంత ఉత్తమ ఫలితాలు అందించడం వైద్యులుగా మా కర్తవ్యం. సర్జరీ వేళలను మార్చడం అనేది పెద్ద ఖర్చులేని పద్ధతి" అని వివరించారు.భవిష్యత్తులో వ్యక్తుల శరీర గడియారాల్లోని తేడాలను (కొందరు ఉదయాన్నే చురుగ్గా ఉండటం, మరికొందరు రాత్రిపూట చురుగ్గా ఉండటం) అర్థం చేసుకుని, దానికి అనుగుణంగా సర్జరీలను షెడ్యూల్ చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పరిశోధకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అధ్యయన వివరాలు 'అనస్థీషియా' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

# కొందరు అసూయతో కలలు కంటున్నారు కానీ అమరావతి అన్‌స్టాపబుల్: సీఎం చంద్రబాబు

**పల్లె వెలుగు, జనవరి 10**




విజయవాడ సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబుఅమరావతిని ఎవరూ అడ్డుకోలేరని, విమర్శలు అర్థరహితమని స్పష్టీకరణ2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యమని, తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలుపుతామని ధీమాతిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడివరెన్ని కుట్రలు పన్నినా ప్రజా రాజధాని అమరావతి అన్‌స్టాపబుల్ అని, దానిని ఎవరూ అడ్డుకోలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కొందరు అసూయతో కలలు కంటున్నారని, అది ఎప్పటికీ జరగని పని అని ఉద్ఘాటించారు. నీరు ఉన్నచోటే నాగరికత అభివృద్ధి చెందుతుందన్న ప్రాథమిక అవగాహన లేనివారు రాజకీయాల్లో ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. శనివారం నాడు విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ విద్యాసంస్థల స్వర్ణోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలను అమరావతికి తీసుకొచ్చి, దానిని మేటి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.విద్యారంగంలో సిద్ధార్థ అకాడమీ సేవలు అమోఘంవిజయవాడను 'విద్యలవాడ'గా మార్చడంలో సిద్ధార్థ అకాడమీ విద్యా సంస్థలు కీలక భూమిక పోషించాయని చంద్రబాబు ప్రశంసించారు. ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకోవడం ఒక చరిత్రాత్మక ఘట్టమని, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించి లక్షలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. తాను గతంలో సిద్ధార్థ అకాడమీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు, ఇప్పుడు గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరుకావడం సంతోషంగా ఉందని గుర్తుచేసుకున్నారు. అగ్రిటెక్ కళాశాలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. 1975లో కొందరు ప్రముఖులు ప్రారంభించిన ఈ సంస్థ, నేడు 28 వేల మంది విద్యార్థులు, 4 వేల మంది సిబ్బందితో మహావృక్షంగా ఎదిగిందని కొనియాడారు.అమరావతిపై కుట్రలను తిప్పికొడతాం కొందరి అసూయకు హద్దు లేకుండా పోతోందని, గత ప్రభుత్వ హయాంలో అమరావతిని ఆపేందుకు చేసిన కుట్రలను ప్రజలు చూశారని చంద్రబాబు అన్నారు. అయినా వారికి బుద్ధి రాలేదని విమర్శించారు. నదీ పరివాహక ప్రాంతంలో రాజధాని కడుతున్నారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, ఢిల్లీ, చెన్నై, రాజమండ్రి వంటి నగరాలన్నీ నదీ తీరాల్లోనే ఉన్నాయన్న విషయం వారికి తెలియదా అని ప్రశ్నించారు. అమరావతిని పవిత్ర జలాలు, మట్టితో పునీతం చేశామని, భవిష్యత్తులో విజయవాడ, గుంటూరు, మంగళగిరి కలిసి అద్భుత నివాస ప్రాంతంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఆరు నెలల్లో అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్ వస్తుందని, రెండేళ్లలో ఇక్కడి నుంచే ప్రపంచానికి క్వాంటమ్ కంప్యూటర్లను సరఫరా చేస్తామని వెల్లడించారు.విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతి కిలోమీటర్‌కు ఒక ప్రాథమిక పాఠశాల, ఐదు కిలోమీటర్లకు ఉన్నత పాఠశాల, ప్రతి మండలంలో జూనియర్ కళాశాల, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఇంజినీరింగ్ కళాశాల, ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. విభజన చట్టం ద్వారా రాష్ట్రానికి వచ్చిన ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని వివరించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు, తల్లిదండ్రులను భాగస్వాములను చేసేందుకు ఏడాదికి రెండుసార్లు మెగా పేరెంట్–టీచర్ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. విశాఖకు గూగుల్ వస్తోందని, ఇప్పటికే కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయని తెలిపారు. రాయలసీమలో స్పేస్ సిటీ, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని, కర్నూలు జిల్లా ఓర్వకల్లు డ్రోన్ హబ్‌గా మారబోతోందని చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే తీసుకెళుతున్నామని, ఆరోగ్య రంగాన్ని కృత్రిమ మేధ (ఏఐ)తో అనుసంధానించి మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ ప్రపంచంలో నంబర్ 1 స్థానానికి చేరుకుంటుందని, అదే సమయానికి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా నిలుస్తుందని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మీడియా కథనాలు తీవ్రంగా స్పందించిన జగ్గారెడ్డి

**పల్లె వెలుగు, జనవరి 10**




ఎదుటి వ్యక్తిపై బురదజల్లే సంప్రదాయం మంచిది కాదన్న జగ్గారెడ్డిఅలాంటి రాతలను ప్రోత్సహించిన వారిది, రాసిన వారిది.. ఇద్దరిదీ తప్పేనని వ్యాఖ్యవెంకట్ రెడ్డి అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడన్న జగ్గారెడ్డితెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై వచ్చిన నిరాధార కథనాలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎదుటి వ్యక్తిపై బురద జల్లే ఇలాంటి సంప్రదాయం ఏమాత్రం మంచిది కాదని ఆయన అన్నారు.ఎవరైనా దురుద్దేశపూర్వకంగా అలాంటి వార్తలు రాయాలని ప్రోత్సహించినా అది సరికాదని అన్నారు. మంత్రిపై అలాంటి రాతలకు ఎవరైనా ప్రోత్సహిస్తే అది చాలా పెద్ద తప్పు అవుతుందని అన్నారు. ఉద్దేశపూర్వకంగా కథనం రాసిన వారితో పాటు ప్రేరేపించిన వారిది కూడా తప్పే అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంచలంచెలుగా ఎదిగిన నాయకుడని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఒక చరిత్ర అని పేర్కొన్నారు.ఒక ఆడ, మగ మాట్లాడితే పెడార్థాలు తీస్తారా అంటూ ఆయన దుమ్మెత్తి పోశారు. పనిగట్టుకుని బురద జల్లడానికి ఇదేమైనా ప్రజా సమస్యనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు రాయడానికి బదులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను బయటకు తీసుకు రావాలని సూచించారు. చేతిలో కలం ఉందని ఇష్టారీతిన రాతలు రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అప్పులు చేసి ప్రజలకు సేవ చేసే మమ్మల్ని బద్నాం చేయాలని చూస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జగ్గారెడ్డి తీవ్ర పదజాలం ఉపయోగించారు.

## జనసేన పార్టీ కీలక నిర్ణయం తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ

**పల్లె వెలుగు, జనవరి 10**

పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా పోటీ చేయాలని నిర్ణయంనెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని వెల్లడిపార్టీని, పవన్ కల్యాణ్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యమన్న జనసేనజనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని తెలంగాణ జనసేన విభాగం నిర్ణయించింది. రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని జనసేన నిర్ణయించింది. ఈ మేరకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ పేరుతో ప్రకటన విడుదలైంది.తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే దిశగా, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనే లక్ష్యంతో పార్టీ ఇప్పటికే కార్యాచరణను ప్రారంభించిందని ఆ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, సాధ్యమైనన్ని స్థానాలలో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు.పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడం, పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భావజాలాన్ని, ఆయన ఆశయాలను, తెలంగాణ ప్రాంతం పట్ల ఆయనకున్న అనుబంధాన్ని ప్రజలకు చేరవేయడం, తద్వారా తెలంగాణలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు




తెలిపారు. ఎన్నికల ప్రచారంలో క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పని చేస్తున్న జనసైనికులు, వీరమహిళలు చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## పాఠశాల విద్యార్థులకు వైద్యులు సీపీఆర్ నేర్పిస్తే, వారు ఎన్నో ప్రాణాలు కాపాడుతారు: రేవంత్ రెడ్డి




**పల్లె వెలుగు, జనవరి 10**

హైదరాబాద్‌లో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుతాను వైద్యుడిని కాకపోయినప్పటికీ సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే సోషల్ డాక్టర్‌ని అన్న సీఎంప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడిపాఠశాలల్లో విద్యార్థులకు వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలామంది ప్రాణాలు కాపాడవచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే సోషల్ డాక్టర్‌నని అన్నారు.ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాలసీలను మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని ప్రకటించారు. ఇందుకోసం వైద్యులు సూచనలు ఇవ్వాలని కోరారు. వైద్యులు ప్రజలు, సమాజంపై తమ బాధ్యతను ఎప్పుడూ మరిచిపోకూడదని అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని, అదే సమయంలో ప్రజల నాడిని పట్టుకోవడం మరిచిపోవద్దని సూచించారు.గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఆరోగ్య రంగంలో ఆవిష్కరణల్లో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి అన్నారు.

## అయోధ్యలో కలకలం రామాలయం ప్రాంగణంలో నమాజ్ చేయడానికి ప్రయత్నించిన వ్యక్తి

**పల్లె వెలుగు, జనవరి 10**

అదుపులోకి తీసుకున్న అయోధ్య రామాలయ భద్రతా సిబ్బందిషోపియాన్ జిల్లాకు చెందిన 55 ఏళ్ల అహ్మద్ షేక్‌గా గుర్తింపుఅహ్మద్ షేక్‌ను విచారిస్తున్న పోలీసులుఅయోధ్యలోని రామమందిర సముదాయంలో నమాజ్ చేయడానికి ప్రయత్నించిన కశ్మీర్‌కు చెందిన వ్యక్తిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. భద్రతా సిబ్బంది తన వద్దకు రాగానే అతను పెద్ద ఎత్తున నినాదాలు చేశాడు. అతడిని కశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాకు చెందిన 55 ఏళ్ల అహ్మద్ షేక్‌గా గుర్తించారు. కశ్మీర్ సంప్రదాయ దుస్తులు ధరించిన అతను గేట్ డీ1 ద్వారా




ఆలయంలోకి ప్రవేశించాడు.అత్యంత భద్రత కలిగిన రామాలయ సముదాయంలోకి ప్రవేశించి, మందిరాన్ని సందర్శించి, అనంతరం సీతారసోయి ప్రాంతం సమీపంలో కూర్చుని నమాజ్ చేయడానికి సిద్ధమయ్యాడని అధికారులు వెల్లడించారు. ఆలయ భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని స్థానిక పోలీసులకు విచారణ నిమిత్తం అప్పగించారు.అహ్మద్ షేక్‌ను ప్రశ్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయోధ్య రామాలయాన్ని సందర్శించడం వెనుక అతడి ఉద్దేశం, అలాగే ఈ సంఘటనతో ఎవరికైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. అతని నుంచి పోలీసులు డ్రైఫ్రూట్స్ స్వాధీనం చేసుకున్నారు.

## వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై మీడియా సంస్థలు అలా చేయడం సరికాదు: మహేశ్ గౌడ్

**పల్లె వెలుగు, జనవరి 10**

మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియా సంస్థలో కథనంవాస్తవాలకు దూరంగా వార్తలు వస్తున్నాయన్న మహేశ్ గౌడ్నిరాధార వార్తలు ప్రచురించడం మానేయాలని హితవుతెలంగాణకు చెందిన ఓ మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియా సంస్థలో ప్రసారమైన కథనం సంచలనం రేకెత్తించింది. ఈ కథనంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండించారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని, వాస్తవాలకు దూరంగా ఇలాంటి వార్తలు వస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి మంత్రులు, అధికారులు ఈ స్థాయికి చేరుకుంటారని, అలాంటి వారిపై నిరాధారమైన వార్తలు ప్రచురించడం మానేయాలని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ఈ




రోజు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మహేశ్ కుమార్ గౌడ్ ఈ వ్యాఖ్యలు చేశారు.అంతేకాకుండా, శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నిస్తూ, రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిది? అని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని, ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని హితవు పలికారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మేము రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తామని చెప్పారు. కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమయ్యారని, కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్ రావు బాధపడుతున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారని పేర్కొన్నారు.పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు సాధించామని, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించామని... మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందని అన్నారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ క్లియర్ చేసిన సినీ నిర్మాత దగ్గుబాటి సురేశ్




**పల్లె వెలుగు, జనవరి 10**

నందిగామ వైజంక్షన్ వద్ద రోడ్డు సరిగా లేకపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ట్రాఫిక్ అవతారం ఎత్తి ట్రాఫిక్ క్లియర్ చేసిన నిర్మాతపండుగ నేపథ్యంలో వీలైనంత త్వరగా రోడ్డు మరమ్మతులు చేసి ఉంటే బాగుండేదన్న సురేశ్హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ అధికమైంది. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు ప్రజలు భారీగా తరలివెళుతున్నారు. సెలవులు ప్రారంభం కావడంతో జాతీయ రహదారిపై ఒక్కసారిగా ట్రాఫిక్ పెరిగిపోయింది. దీంతో ప్రయాణ సమయం ఆరు నుంచి ఏడు గంటల వరకు పడుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అధికంగా ఉంది. నందిగామ వైజంక్షన్ వద్ద రహదారి సరిగా లేకపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ప్రముఖ సినీ నిర్మాత దగ్గుబాటి సురేశ్ తన ప్రయాణ మార్గంలో ట్రాఫిక్ రద్దీని గమనించి ట్రాఫిక్ పోలీస్ అవతారం ఎత్తారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద నిలిచిపోయిన వాహనాలను ఆయన స్వయంగా క్లియర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ నేపథ్యంలో రహదారుల శాఖ వీలైనంత త్వరగా రోడ్డు మరమ్మతులు చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు.సంక్రాంతి పండుగ సమయంలో ఐదు నుంచి వారం రోజుల పాటు జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఉంటుందని అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. వాహనాల రద్దీకి రోడ్లు బాగా లేకపోవడం కూడా ఒక కారణమని, రోడ్లను త్వరగా బాగు చేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ నుంచి అక్కడికి రావడానికి ఆరున్నర గంటలు పట్టిందని, ట్రాఫిక్ జామ్ వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈరోజు తాను కోలవెన్ను గ్రామానికి వెళుతున్నానని, అక్కడి నుంచి కారంచేడు, తణుకు వెళతానని ఆయన తెలిపారు. సంక్రాంతి సందర్భంగా స్నేహితులను, బంధువులను కలుస్తానని ఆయన చెప్పారు. టోల్ గేట్ల వద్ద వాహనాలు సులభంగా వెళ్లేందుకు అధికారులు చర్యలు చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

## జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే ఇలాంటి ప్రచారం చేయరు: సీఎం చంద్రబాబు

**పల్లె వెలుగు, జనవరి 10**




మీడియాతో సీఎం చంద్రబాబు చిట్ చాట్జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదులపై దుష్ప్రచారం చేయరని వ్యాఖ్యలురెండు తెలుగు రాష్ట్రాలు నీటి కోసం గొడవ పడొద్దన్న చంద్రబాబుపట్టిసీమతోనే రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి చెందిందని వెల్లడిగత ప్రభుత్వం రూ.900 కోట్ల బిల్లులు చేసుకుందని ఆరోపణరాజధానిపై వైసీపీ ఇంకా విషం చిమ్ముతోందని విమర్శమాజీ ముఖ్యమంత్రి జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదుల గురించి ఇలా దుష్ప్రచారం చేయరని, అసలు సింధు నాగరికత ఎలా ఏర్పడిందో తెలుసుకుంటే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలైన దేశ రాజధాని ఢిల్లీ, లండన్ వంటివన్నీ నదీ తీరాల వెంబడే అభివృద్ధి చెందాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నదీ గర్భం (తీఅజవతీ ఎవఎ), నదీ పరివాహక ప్రాంతం (తీఅజవతీ ఝంఅఅ)కు కనీస తేడా తెలియకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తమకు బుద్ధి చెప్పినా రాజధాని విషయంలో ఇప్పటికీ విషం చిమ్మడం మానలేదని విమర్శించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడిన చంద్రబాబు, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.నీటి విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య గొడవలు పడితే అంతిమంగా నష్టపోయేది తెలుగు ప్రజలేనని చంద్రబాబు స్పష్టం చేశారు. “రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుంది? తెలంగాణతో కలిసి సహకరించుకుని మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి“ అని సూచించారు. నీటిని సమర్థవంతంగా వాడుకోవడం వల్లే రాయలసీమ స్వరూపం మారిందని, పట్టిసీమ ప్రాజెక్టు ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే రాయలసీమలో ఉద్యాన విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతం దేశంలోనే ఉద్యాన (హార్టికల్చర్) రంగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం కేవలం స్వార్థ రాజకీయాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ఆపేసిందని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. 2020లో కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్ల బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో నీటి విషయంలో రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని, ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత అనేదే లేకుండా చూసేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
ఆదివారం 11-01-2026

# సంక్రాంతిలోపు పిఆర్‌సి

**పల్లె వెలుగు, జనవరి 10**



ఎయుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ 20 నుంచి ఉద్యమం, సర్కార్ స్పందనబట్టి 'చలో అసెంబ్లీ' టెట్ మినహాయింపు కోరుతూ టీచర్ల ర్యాలీ గుంటూరు :సంక్రాంతి లోపు పే రివిజన్ కమిషన్ (పిఆర్‌సి) నియమించకపోతే 20వ తేదీ నుండి యుటిఎఫ్ ఉద్యమానికి సిద్ధమవుతుందని ఆ సంఘం రాష్ట్ర నేతలు హెచ్చరించారు. 'ఊరిబడిని కాపాడుకుందాం' నినాదంతో రెండు రోజులపాటు జరిగే యుటిఎఫ్ రాష్ట్ర 51వ కౌన్సిల్ సమావేశం గుంటూరులోని ఎసి కాలేజీ ప్రాంగణంలో శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. వేలాదిగా హాజరైన బహిరంగ సభలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ ఉపాధ్యాయుల సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టారు. పిఆర్‌సి ఏర్పాటుతోపాటు 29 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగులకు రావాల్సిన రూ.30 వేల కోట్ల బకాయిలు చెల్లింపునకు రోడ్డుమ్యాపు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, ఉపాధ్యాయులపై అధికారుల నిర్బంధ వైఖరి మార్చుకోవాలని, బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. ఆయా సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే వచ్చే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 'చలో అసెంబ్లీ' నిర్వహిస్తామని ప్రకటించారు.ఉపాధ్యాయులు హేతుబద్ధమైన విద్యనందించాలి : ప్రొఫెసర్ దేవరాజు మహారాజుముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ దేవరాజు మహారాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్య కాషాయీకరణ, ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ అహేతుకమైన అంశాలను సిలబస్‌లో చేర్చిందన్నారు. ఉపాధ్యాయులు అహేతుకమైన అంశాలకు బదులు హేతుబద్ధమైన విద్యనందించాలని పిలుపునిచ్చారు. ప్రశ్న, వైజ్ఞానిక స్పృహ బతికి ఉండకూడదని కేంద్రం భావిస్తోందని, ప్రశ్నించిన వేలాది మందిని ఇబ్బందులకు గురిచేస్తోందని వివరించారు.పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గోపిమూర్తి ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో గత పది పదిహేనేళ్లుగా బుల్డోజర్ విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం కొందరు అధికారులను ఏరికోరి నియమిస్తోందని, వారి దుందుడుకు చర్యలు ఉపాధ్యాయులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయని తెలిపారు. ఒకర్ని మించి మరొకరు ప్రైవేటీకరణ విధానాలు అమలు చేస్తున్నారని, వారి విధానాలు ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతాయని గుర్తించాలన్నారు. మంత్రి లోకేష్‌కు విద్యారంగం సమస్యలపై సంఘాలతో చర్చించే తీరిక లేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేస్తూ సుప్రీం కోర్టు తీర్పుపై తమిళనాడు సహా పలు రాష్ట్రాలు రివ్యూ పిటిషన్ దాఖలు చేశాయని, మన రాష్ట్రం మాత్రం నోరు మెదపట్లేదన్నారు. దాదాపు సగం మంది ఉపాధ్యాయులు టెట్ ఒత్తిడి ఎదుర్కొంటున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ కార్యకర్తలందరూ హక్కుల కోసం, ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభ అనంతరం టెట్ నుండి ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులను మినహాయించాలని సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరుతూ సభా ప్రాంగణం నుండి హిందూ కాలేజీ, నాజ్ సెంటర్ మీదుగా తిరిగి సభా ప్రాంగణం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. బహిరంగ సభలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, కుసుమ కుమారి, రాష్ట్ర ట్రెజరర్ రెడ్డి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభం



**పల్లె వెలుగు, జనవరి 10**

సూళ్లూరుపేట, దొరవారిసత్రం (తిరుపతి జిల్లా)తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో శనివారం ఉదయం హోలీక్రాస్ సర్కిల్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్చి వరకూ భారీ ఊరేగింపు, శోభాయాత్రతో ఫ్లెమింగో ఫెస్టివల్ -2026 అట్టహాసంగా ప్రారంభమయ్యింది. శోభాయాత్రను సూళ్లూరుపేట, సర్వేపల్లి ఎంఎల్ఎలు నెలవల విజయశ్రీ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. డప్పుకళాకారులు, సన్నాయి మేళాలు, కోలాటాలు, పంబలోళ్ల ప్రదర్శనలు, విచిత్ర వేషధారణలు, అర్జున, దుర్యోధన, ఆంజనేయ, నరసింహస్వామి, హరిదాసుల పాత్రధారులు శోభాయాత్రలో అగ్రభాగాన నిలిచారు. మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం, వాకాటి నారాయణరెడ్డి, సూళ్లూరుపేట ఆర్‌డిఓ కిరణ్మయి, మున్సిపల్ ఛైర్మన్ శ్రీమంత్‌రెడ్డి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ చెన్నయ్య పాల్గొన్నారు.ముగింపురోజు చంద్రబాబు పర్యటన రద్దుతిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో జరుగుతున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ఈనెల 12న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. అయితే శనివారం ఉదయం ముఖ్యమంత్రి పర్యటన రద్దయినట్లు సమాచారం అందింది. సిఎం రాకను దృష్టిలో ఉంచుకొని స్థానికంగా ఏర్పాట్లు కొనసాగుతున్న సమయంలో ఈ నిర్ణయం వెలువడడం గమనార్హం. పర్యటన ఎందుకు రద్దయిందనే విషయంపై ఇప్పటివరకు స్పష్టమైన కారణాలు తెలియ రాలేదు. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# సజ్జల వల్లే జగన్ 151 నుంచి 11 సీట్లకు పడిపోయాడు: బీటీ నాయుడు

**పల్లె వెలుగు, జనవరి 10**




వైసీపీ నేతలు వణికిపోయే పరిస్థితికి సజ్జలే కారణమన్న బీటీ నాయుడువైసీపీ ప్రభుత్వాన్ని సజ్జల నాశనం చేశారని వారి పార్టీ నేతలే చెబుతున్నారని వ్యాఖ్యప్రభుత్వ సలహాదారుడిగా ప్రజల సొమ్ము కాజేశాడని ఆరోపణవైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఘాటు వ్యాఖ్యలు చేశారు. సజ్జల ఇచ్చిన సలహాల వల్లే జగన్ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు గజగజ వణికిపోయే స్థితి రావడానికి సజ్జలే కారణమని చెప్పారు. సజ్జల కనీసం వార్డు మెంబర్ కూడా కాలేదని, అలాంటి వ్యక్తి చట్టసభలు, ప్రభుత్వ విధానాలు, పాలసీలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. సజ్జల స్వయంగా మాట్లాడుతున్నారా లేక తాడేపల్లి ప్యాలెస్‌లో బందీగా ఉన్న జగన్ మాట్లాడిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ రోజు సజ్జల మాటలు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందని, సొంత పార్టీలోనే ఆయనను ఛీ కొడుతున్నారని, గత ప్రభుత్వాన్ని నాశనం చేసింది సజ్జలేనని వైసీపీ నాయకులు బహిరంగంగా చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.గత వైసీపీ ప్రభుత్వ పాలనలో సజ్జల ప్రధాన సలహాదారుడిగా ప్రజల ధనాన్ని కాజేశారని ఆరోపించారు. దమ్ము, ధైర్యం ఉంటే పార్టీలో నీ హోదా ఏంటో చెప్పాలని సవాల్ విసిరారు. పార్టీ హోదా లేకుండా కూటమి ప్రభుత్వంపై అవాకులు చెవాకులు మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. అమరావతి గురించి సజ్జలకు అసలు ఏమీ తెలియదని, గత ప్రభుత్వంలో అమరావతిని 'భ్రమరావతి', 'శ్మశానం' అని పిలిచారని, ప్లాన్ ప్రకారమే రాష్ట్రాన్ని రాజధాని లేని స్థితికి తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ రోజు పిల్లలను ఏపీ రాజధాని ఏది అని అడిగితే చెప్పలేని పరిస్థితి సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని పేరుతో జగన్ రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారని, వాస్తవాలు తెలుసుకున్న ప్రజలు ఎన్నికల్లో వైసీపీకి రెండు అంకెల సీట్లే ఇచ్చారని అన్నారు.అయినా జగన్ తన మాజీ సలహాదారు సజ్జలతో అమరావతి గురించి ప్రెస్ మీట్ పెట్టించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. జగన్ రెడ్డి దొంగల ముఠా అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులను సందర్శించాలని సూచించారు. వేల కోట్ల రూపాయలతో రాజధాని నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. "కళ్లు ఉండి చూడలేని కబోదులు మీరు" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజలను మభ్యపెట్టడం కోసమే, కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే సజ్జల మీడియా ముందుకు వచ్చారని బీటీ నాయుడు విమర్శించారు.

# రేపు నింగిలోకి 'అన్వేష్ ఉపగ్రహం

**పల్లె వెలుగు, జనవరి 10**



పిఎస్ఎల్‌విసి 62 ప్రయోగానికి సర్వం సిద్ధం నేడు కౌంట్ డౌన్ సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా) : గత నెల డిసెంబర్‌లో ఎల్‌విఎం3బిఎం6 భారీ ప్రయోగం విజయం తర్వాత మరో విజయానికి ఇస్రో సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి పిఎస్ఎల్‌విసి 62 రాకెట్ ద్వారా జనవరి 12న ఉదయం 10 గంటల 17 నిమిషాలకు అన్వేష్ (ఇఒఎస్‌బిఎన్1) ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనుంది. దీంతో పాటు మరో 15 వాణిజ్య ప్రయోగాలను ఉపగ్రహాలను రోదసిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగానికి సంబంధించి ఆదివారం ఉదయం 10గంటల 17 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇది 24 గంటల పాటు కొనసాగిన అనంతరం సోమవారం పిఎస్ఎల్‌వి బిసి 62 రాకెట్ నింగిలోకి ప్రయోగిస్తారు. శ్రీహరికోటలోని ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ భవనం (పిఐఎఫ్)లో రాకెట్ అనుసంధానం కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ ప్రయోగంలో 1,485 కేజీల బరువు ఉన్న అన్వేష్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇది అత్యంత కీలకమైన ఉపగ్రహం. ఇప్పటివరకు భారత రక్షణ వ్యవస్థకు మూడో నేత్రంలా పనిచేసే భూ పరిశీలన ఉపగ్రహాలను అనేకం ఇస్రో అంతరిక్షంలోకి పంపింది. భూ పరిశీలన చేసిన తర్వాత సమాచారాన్ని భూమికి చేరవేసే ప్రక్రియను దృష్టిలో ఉంచుకొని ఈ ఉపగ్రహానికి అన్వేష్ అనే నామకరణం చేశారు. ఈ ఉపగ్రహం సైనిక అవసరాల నిఘా నిమిత్తం భూమికి 600 కిలోమీటర్ల ఎత్తులో పరిభ్రమిస్తూ సమాచారాన్ని భూతలంలోని కంట్రోల్ సెంటర్‌కు చేరవేస్తుంది. ఈ ప్రయోగంలో స్పానిష్‌కు చెందిన స్టార్టప్ ఆర్బిటల్ పారడైజ్ భాగస్వామ్యంతో నిర్మించిన 25 కేజీల బరువు గల క్రిస్టల్ ఇనిషియల్ డెమానిస్ట్రేటర్ (కెఐడి) క్యాప్సూల్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించనున్నారు.శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్ చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలుఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 12న పిఎస్ఎల్‌వి-సి62 రాకెట్ ద్వారా గగనతలంలోకి పంపనున్న ఇఒఎస్-ఎన్1 విజయవంతం కావాలని ఉపగ్రహ నమూనాను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాయకుల మండపంలో రాకెట్ నమూనాలకు, ఇస్రో ఛైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలకు వేదపండితులు ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఇస్రో ఛైర్మన్‌ను పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాదిలో ఇదే మొదటి ప్రయోగమని, పిఎస్ఎల్‌వి సి 62 రాకెట్ ద్వారా భూ పరిశీలన కోసం ఇఒఎస్-చీ1 ఉపగ్రహంతో పాటూ వివిధ దేశాలకు చెందిన ఎనిమిది మైక్రో శాటిలైట్‌లను కూడా ప్రయోగిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం శ్రీచెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# 30 శాతం మంది రైతులకు అందని 'ఉల్లి' పరిహారం

**కర్నూలు ప్రతినిధి పల్లె వెలుగు, జనవరి 10**



"ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు లక్ష్మన్న. కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కరిడికొండ గ్రామం. ఖరీఫ్‌లో ఒక ఎకరా ఉల్లి పంట సాగు చేశారు. ఇందు కోసం రూ.లక్ష వరకూ పెట్టుబడి పెట్టారు. ధర లేకపోవడంతో ఉల్లి పంటను దున్నేశారు. ఎకరాకు రూ.20 వేలు పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో కాస్తో కూస్తో నగదు వస్తుందని ఆశపడ్డారు. తీరా ప్రభుత్వం పరిహారం జమ చేసినా లక్ష్మన్నకు మాత్రం డబ్బు జమ కాలేదు. ఆయన ఒక్కరే కాదు చాలా మంది రైతులకు పరిహారం అందలేదు.గతేడాది ఖరీఫ్‌లో కర్నూలు జిల్లాల్లో 60 వేల ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు. ఎకరా విస్తీర్ణానికి రూ.1.05 లక్షలు పెట్టుబడి పెట్టారు. పంట చేతికి వచ్చే సమయంలో గతేడాది ఆగస్టులో కురిసిన వర్షాలకు ఉల్లి పంట దెబ్బతిన్నది. ఎకరాకు 70 క్వింటాళ్లు రావాల్సిన పంట 30 నుంచి 35 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. దక్కిన అరకొర పంటను మార్కెటుకు తీసుకువచ్చినా ధర లభించలేదు. క్వింటాకు కనిష్ట ధర రూ.500 పలికింది. ఉల్లి రైతులకు కన్నీళ్ల సాగు, గిట్టుబాటు ధర లభించలేదంటూ పలు పత్రికల్లో కథనాలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.1200 కొనుగోలు చేస్తామని ప్రకటించింది. కొనుగోళ్లు ప్రారంభించిన మూడు రోజులకే సేకరణను నిలిపివేసింది. ఈ మూడు రోజుల్లో 1226 టన్నులు కొనుగోలు చేసింది. నిల్వ చేసుకోవడానికి వీలు లేకపోవడంతో కొనుగోళ్లు ఆపేశామని మార్క్‌ఫెడ్ పేర్కొంది. ఆ తరువాత ట్రేడర్లు కొనుగోలు చేసిన ధర రూ.1200 కంటే తక్కువ ఉంటే ఆ తేడా మొత్తాన్ని బోనస్‌గా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులోనూ పలు నిబంధనలు పెట్టింది. దీంతో అన్నదాతలు తమ పంటను పొల్లాలోనే వదిలేశారు.ఆ తర్వాత ఎకరాకు రూ.20 వేలు చెల్లిస్తామని గతేడాది సెప్టెంబర్‌లో స్వయానా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ ఏడాది జనవరి మూడున మంత్రి అచ్చెన్నాయుడు కర్నూలు జిల్లా కోడుమూరులో పరిహరం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 37,752 మంది రైతులకు రూ.128.33 కోట్లు జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కర్నూలు జిల్లాలో 31,352 మంది రైతులకు సంబంధించి 54,061.97 ఎకరాలకు రూ.99.92 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వం ప్రకటించినట్లు ఎకరాకు రూ.20 వేల చొప్పున ఇవ్వాలంటే రూ.108.12 కోట్లు అవసరం అవుతోంది. అవసరాని కంటే రూ.8.2 కోట్లను తక్కువగా ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికీ దాదాపు 30 శాతం మంది రైతుల ఖాతాల్లో పరిహారం జమ కాలేదు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారం అందరికీ అందేలా చూడాలని రైతులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.పరిహారం ఇచ్చి ఆదుకోవాలి2.70 ఎకరాల్లో ఉల్లి పంటను సాగు చేశాను. అందుకోసం మొత్తం రూ.1.40 లక్షలు పెట్టుబడి పెట్టాను. వచ్చిన దిగుబడిని కర్నూలు మార్కెట్‌కు తీసుకెళ్తే క్వింటా రూ.వందకు పాట పాడారు. అది కూడా కొనలేదు. దాంతో ఉల్లిని మార్కెట్‌లోనే వదిలేసి వచ్చాను. ఎకరాకు రూ.20 వేలు పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆ నగదు కూడా జమకాలేదు. జాబితాలో పేరు లేదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలి. ప్రభాకర్, రైతు, సి బెళగల్

ఆదివారం 11-01-2026

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499



# ఆరు నెలల్లో అమరావతి నుండి క్వాంటం కంప్యూటర్ పని ప్రారంభం



**పల్లె వెలుగు, జనవరి 10**

సిద్ధార్థ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో సిఎం చంద్రబాబుప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : ఆరు నెలల్లో క్వాంటం కంప్యూటర్ అమరావతి నుండి పని ప్రారంభిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఎఐ, క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. కేంద్రం క్వాంటం మిషన్ ప్రకటిస్తే వెంటనే అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రారంభిస్తామన్నారు. విజయవాడ మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన శనివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వర్ణోత్సవ సావనీర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ గతంలో ఐటిని ప్రోత్సహించామని, ఇప్పుడు ఎఐ, క్వాంటంను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సిద్ధార్థ విద్యా సంస్థలు అగ్రిటెక్ కళాశాలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో అత్యుత్తమ విద్యా సంస్థగా సిద్ధార్థ అకాడమీ పేరు తెచ్చుకుందని కొనియాడారు. విజయవాడను విద్యల వాడగా మార్చడంలో సిద్ధార్థ సంస్థలు కీలకపాత్ర పోషించడం అభినందనీయమన్నారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్, టెక్నాలజీ ఎడ్యుకేషన్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులు మలినేని రాజయ్య మాట్లాడుతూ 1975 మార్చి 22న ఏర్పడిన సిద్ధార్థ అకాడమీ విజయవాడ, చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు అన్ని రంగాల్లో నాణ్యమైన విద్య అందిస్తోందని తెలిపారు. అకాడమీ ఆధ్వర్యాన 18 విద్యా సంస్థలు నడుస్తున్నాయని, 28 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, నాలుగు వేల మంది బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని వివరించారు. అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు మాట్లాడుతూ విజయవాడను ఒక ఉత్తమ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడానికి 50 ఏళ్లుగా అకాడమీ ఎంతో కృషి చేస్తోందన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ మాత్రమే కాకుండా ఇంజనీరింగ్, మెడిసిన్, డెంటల్, లా, నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్ వంటి దాదాపు 170 కోర్సులను అందిస్తోందని, తమ విద్యార్థి ఏకంగా రూ.52.6 లక్షల ఉద్యోగ ప్యాకేజీని సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధార్థ అకాడమీకి సహకరించిన దాతలను ముఖ్యమంత్రి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్ఎలు గద్దె రామ్మోహనరావు, యార్లగడ్డ వెంకట్రావు, మండలి బుద్ధ ప్రసాద్, బోడే ప్రసాద్, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తదితరులు పాల్గన్నారు.

# తెలుగు రాష్ట్రాలు వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి సిపిఎం నేత బివి రాఘవులు



**హైదరాబాద్ బ్యూరో పల్లె వెలుగు, జనవరి 10**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న వివాదాస్పద సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు ప్రకటించడాన్ని స్వాగతిస్తు న్నామని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ సమస్యలను చర్చల ద్వారా, నిపుణుల ద్వారా పరిష్కరించు కోవాలని సూచించారు. రెండు రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీలుగా ఉన్న బిఆర్ఎస్, వైసిపిలు అధికార పార్టీపై అక్కసుతో కాకుండా తెలుగు ప్రజల మధ్య సమస్యలను సామరస్యంగా పరిష్కరించు కోవడానికి చొరవ చూపెట్టాలన్నారు. రాష్ట్రాలు ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయినా సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కాల పరిమితి ప్రకటించుకుని రెండు రాష్ట్రాలు ముందుకు పోవాలని సూచించారు.దేశ ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షులు ట్రంప్ ముందు సాష్టాంగ ప్రణామం చేస్తున్నారని రాఘవులు విమర్శించారు. ప్రపంచ టెర్రరిస్ట్‌లాగా అమెరికా వెనిజులాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షులు మదురో, అతని భార్యను ఎత్తుకుపోయి నిర్బంధించినా మోడీ మౌనం వీడటం లేదన్నారు. ప్రపంచ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్న ట్రంప్ చర్యలను మోడీ ఖండించాలని డిమాండ్ చేశారు. వెనిజులాపై అమెరికా టెర్రరిస్టుల మాదిరిగా వ్యవహరిస్తుంటే, ఉభయులు చర్చించుకుని శాంతిగా ఉండాలని భారత్ నాయకులు ప్రకటించడం సరైనది కాదన్నారు. చైనా, రష్యాతోపాటు బ్రెజిల్, స్పెయిన్, కొలంబియా, మెక్సికో, ఉరుగ్వే సహా అనేక దేశాలు అమెరికా చర్యపై ఆగ్రహంగా ఉన్నాయని చెప్పారు. అమెరికా చర్యలను అనేక ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయన్నారు. భారత్ విశ్వగురు అని చెప్పుకునే మోడీ మౌనం పాటిస్తున్నారన్నారు. భారతదేశాన్ని, దేశ నాయకత్వాన్ని అమెరికా అధ్యక్షులు అవమానపరుస్తున్నా ప్రధాని మోడీ నోరు విప్పడం లేదన్నారు. దేశంలో ఉన్న అటవీ, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులైన అదానీ, అంబానీ, మిట్టల్ లాంటి సంస్థలకు కేటాయించి దోచుకోవడానికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మావోయిస్టులు, ఆదివాసులపై దాడులు చేస్తోందని చెప్పారు.

# దక్షిణాఫ్రికా గడ్డపై చైనా, రష్యా, ఇరాన్‌ల సంయుక్త నేవీ విన్యాసాలు



**జోహాన్నెస్‌బర్గ్ :**

చైనా, రష్యా, ఇరాన్ శనివారం దక్షిణాఫ్రికా సముద్రజలాల్లో సంయుక్త నావికా విన్యాసాలు ప్రారంభించాయి. వారం రోజుల పాటు ఈ విన్యాసాలు జరగనున్నాయి. షిప్పింగ్, సముద్ర జలాల ఆర్థిక కార్యకలాపాల భద్రతకు హామీ కల్పించేందుకు ఉద్దేశించిన బ్రిక్స్ ప్లస్ ఆపరేషన్‌గా ఆతిథ్య దేశం అభివర్ణించింది.అమెరికా, పశ్చిమ దేశాల ఆర్థిక ఆధిపత్యానికి ప్రతిగా తొలుత బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో ఏర్పడిన రాజకీయ, భౌగోళిక కూటమి బ్రిక్స్‌ను ఇప్పుడు విస్తరించాలని భావిస్తున్నారు. అందులో భాగంగా మరో ఆరు దేశాలను చేర్చడమే బ్రిక్స్ ప్లస్.చైనా, రష్యాలతో రొటీన్‌గా దక్షిణాఫ్రికా నావికా విన్యాసాలను నిర్వహించినప్పటికీ అమెరికా, బ్రిక్స్ ప్లస్ కూటమిలోని పలు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. బ్రిక్స్ ప్లస్ కూటమిలో ఈజిప్ట్, ఇండోనేషియా, సౌదీ అరేబియా, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వున్నాయి. ఈ విన్యాసాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చైనా మిలటరీ అధికారులు నేతృత్వం వహించగా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇథియోపియాలు పరిశీలకులుగా పాల్గన్నాయి. కాగా బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక రాజకీయాలను అనుసరిస్తున్నాయని ట్రంప్ మండిపడ్డారు.అమెరికా, పాక్ ఉగ్రవాద వ్యతిరేక విన్యాసాలుకాగా పాకిస్థాన్‌తో కలిసి అమెరికా ఉగ్రవాద వ్యతిరేక విన్యాసాలు చేపడుతోంది. పాక్‌లోని పంజాబ్‌లో ఖరియన్ జిల్లా పబ్బిటౌన్‌లో నేషనల్ కౌంటర్ టెర్రరిజం సెంటర్ (ఎన్‌సిటిసి)లో ఈ విన్యాసాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పిఆర్) ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు వారాల పాటు సాగే ఈ విన్యాసాల్లో ఇరు దేశాల ఆర్మీల నుండి బృందాలు పాల్గంటాయి. భద్రతాపరమైన సవాళ్ళను ఎదుర్కొనడానికి, వృత్తిపరమైన మిలటరీ ప్రమాణాలను విన్యాసాలు జరుగుతున్నాయి. బ్రిక్స్ ప్లస్ కూటమిలో ఈజిప్ట్, ఇండోనేషియా, సౌదీ అరేబియా, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వున్నాయి. ఈ విన్యాసాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చైనా మిలటరీ అధికారులు నేతృత్వం వహించగా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇథియోపియాలు పరిశీలకులుగా పాల్గన్నాయి. కాగా బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక రాజకీయాలను అనుసరిస్తున్నాయని ట్రంప్ మండిపడ్డారు.అమెరికా, పాక్ ఉగ్రవాద వ్యతిరేక విన్యాసాలుకాగా పాకిస్థాన్‌తో కలిసి మెరుగుపరుచుకోవడానికి, సంక్లిష్టమైన ఉగ్రవాద చర్యల్లో పాల్గనే సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి ఈ విన్యాసాలు ఉపయోగపడతాయని ఐఎస్‌పిఆర్ పేర్కొంది.

# 80 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు



**పల్లె వెలుగు, జనవరి 10**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద విశాలాక్షి నగర్‌లోని సావేరా గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో 80 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్ల కిట్‌ను పంపిణీ చేశారు. సుమారు రూ.5 వేలు విలువైన ఈ కిట్‌లో నిండు గ్యాస్ సిలిండర్, స్టవ్, రెగ్యులేటర్, గ్యాస్ పైపులను లబ్ధిదారులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో సావేరా గ్యాస్ ఏజెన్సీ డీలర్ ఒమ్మి నిర్మలకుమారి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు పాల్గొని మాట్లాడుతూ, పేద మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అందిస్తోందని, దీనిని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విస్తృతంగా సేవా కార్యక్రమాలు



**భీమునిపట్నం పల్లె వెలుగు, జనవరి 10**

రానున్న కాలంలో తమ సంస్థ ఆధ్వర్యాన విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు స్థానిక కళాసాహితీ సంస్థ అధ్యక్షులు పి.రాజేంద్రప్రసాద్ వర్మ స్పష్టం చేశారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం కళాసాహితీ సంస్థ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రాజేంద్రప్రసాద్ వర్మ మాట్లాడుతూ, తమ సంస్థ అభివృద్ధికి, విస్తృతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ఎల్.రావు, మాజీ కౌన్సిలర్ గంటా నూకరాజు, విశ్రాంత ఉపాధ్యాయులు టి.భీమారావు, స్థానిక ప్రముఖులు ఆర్.పెదబాబు తదితరులు పాల్గొన్నారు. కళా సాహితీ సంస్థలో ఖాళీగా ఉన్న పలు పదవులను భర్తీ చేసినట్లు వర్మ తెలిపారు. మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు ఆధ్వర్యం లో నూతన సభ్యుల ఎన్నిక నిర్వహించినట్లు పేర్కొన్నారు. కోశాధికారిగా వై.హరి, ఉపాధ్యక్షులుగా టి.భీమారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.ఎర్రయ్యరెడ్డి, కార్యదర్శులుగా పి.సూరిబాబు, బి.జోగారావు, జగన్నాధస్వామిని ఎన్నుకున్నామని తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులచే వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు.

# పేదలకు ఆర్థిక భరోసా ప్రభుత్వ లక్ష్యం

**నర్సీపట్నం రూరల్:**



ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం నర్సీపట్నంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ.13లక్షల 30వేల 218 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేదలకు ఈ నిధి ఒక వరంలా మారిందన్నారు. నాతవరం మండలానికి చెందిన 9 మంది, నర్సీపట్నం టౌన్‌కు 5 మంది, మాకవరపాలెం మండలం 5, నర్సీపట్నం 3, గొలుగొండ మండలానికి చెందిన ఇద్దరు బాధితులు ఉన్నారని ఆయన వివరించారు. 19 నెలల కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 136 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రూ.కోటి 24 లక్షల 60 వేల భారీ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జడ్పిటిసి రమణమ్మ, మాకవరపాలెం టీడీపీ మండల అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, నర్సీపట్నం మండల టీడీపీ అధ్యక్షులు సుకల అప్పలనాయుడు పాల్గొన్నారు. గొలుగొండ : పేదవారికి అండగా టిడిపి ఎప్పుడు వెన్నంటి ఉంటుందని అనకాపల్లి పార్లమెంటు ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. మండలంలో పప్పు శెట్టిపాలెం గ్రామానికి చెందిన పక్షవాతం వ్యాధిగ్రస్తులు దేవకన్యకి శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో ఉన్న ప్రతి ఒక్కరిని తెలుగుదేశం పార్టీ ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ విషయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుని దృష్టికి తీసుకువెళ్లగా సీఎం రిలీఫ్ ఫండ్ కు సిఫార్సు చేశారన్నారు.

# పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఆదివారం 11-01-2026


# క్రీడా విభాగం

## రో-కో మళ్లీ మెరిసేనా..



ఎనేడు న్యూజిలాండ్‌తో తొలి వన్డే మ. 1.30గం॥లకు ఐసిసి టి20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియా చివరి సిరీస్‌కు సిద్ధమైంది. భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమైంది. కోటాంబిలోని బిసిఎ స్టేడియంలో ఆదివారం తొలి వన్డే జరగనుంది. కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న రోహిత్ శర్మ(రో), విరాట్ కోహ్లి(కో)పైనే అందరి దృష్టి నెలకొంది. వీరిద్దరూ ఇటీవల భారత పర్యటనకు వచ్చిన దక్షిణాఫ్రికాపై అంచ నాలకు మించి రాణించారు. విరాట్ కోహ్లి రెండు సెంచరీలు, ఒక అర్ధశతకంతో, రోహిత్ శర్మ రెండు అర్ధ సెంచరీలతో మెరిసారు. దీంతో న్యూజిలాండ్‌తో ఆదివారం జరిగే తొలి వన్డేలోనూ వీరిద్దరి బ్యాట్‌నుంచి పరుగుల వరద పారాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరోవైపు వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ లేమితో బాధపడుతున్నాడు. దక్షిణాఫ్రికాతో సిరీస్‌తోపాటు దేశవాళీ క్రికెట్ విజరు హజారే వన్డే టోర్నీలోనూ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. దీంతో శుభ్‌మన్ ఐసిసి టి20 ప్రపంచకప్‌లో టీమిండియా జట్టులో చోటు దక్కలేదు. ఇక న్యూజిలాండ్ జట్టు ఏ దశలోనైనా మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగలదు. ఆ జట్టులో సమర్థ బ్యాటర్లు, బౌలర్లు ఉన్నారు. గతంలో ధోనీ సారథ్యంలో ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో టీమిండియాను ఫైనల్‌కు చేరకుండా అడ్డుకుంది ఈ జట్టే. ఈ క్రమంలో కివీస్ జట్టును ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. జట్లు(అంచనా)..ఇండియా: శుభ్‌మన్(కెప్టెన్), రోహిత్, కోహ్లి, శ్రేయస్, కెఎల్ రాహుల్(వికెట్ కీపర్), సుందర్/నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా, కుల్దీప్, అర్ష్‌దీప్, సిరాజ్, జడేజా.న్యూజిలాండ్: బ్రాస్‌వెల్(కెప్టెన్), యంగ్, మిఛెల్, ఫిలిప్స్, కాన్వే(వికెట్ కీపర్), ఫోల్కే, జేమీసన్, క్లార్క్‌సెన్, లినెక్స్, ఆదిత్య అశోక్, నిక్ కెల్లీ/మిఛెల్ హై.

## తిలక్ వర్మ ఔట్..



న్యూజిలాండ్‌తో తొలి మూడు టి20లకు దూరంముంబయి: టీమిండియా టి20 స్పెషలిస్ట్ బ్యాటర్, హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ న్యూజిలాండ్‌తో జరిగే తొలి మూడు టి20లకు దూరమయ్యాడు. ఈ మేరకు భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. మిగిలిన రెండు టి20లకు తిలక్ వర్మ అందుబాటులో ఉంటాడని బిసిసిఐ ఆ ప్రకటనలో తెలిపింది. విజరు హజారే వన్డే టోర్నీలో భాగంగా పొత్తికడపులో నొప్పి కారణంగా ఆసుపత్రిలో చేరిన తిలక్ వర్మ.. ఆ తర్వాత సర్జరీ చేయించుకోగా.. అతనికి మూడు వారాల విశ్రాంతి అవసరమని డాక్టర్లు తెలిపారు. విజరు హజారే వన్డే టోర్నీ గ్రూప్-బిలో ఉన్న హైదరాబాద్ జట్టు ఛండీగడ్, బెంగాల్‌తో జరిగే మ్యాచుల్లో ఆడి.. లిస్ట్-ఎ క్రికెట్‌లో ఆరో సెంచరీని పూర్తి చేశాడు. ఇక న్యూజిలాండ్‌తో ఐదు టి20ల సిరీస్ 21నుంచి ప్రారంభం కానుంది.

## సెమీస్‌లో ఓడిన సింధు



మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీకౌలాలంపూర్: మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. సెమీస్‌కు చేరిన ఏకైక షట్లర్ పివి సింధు ఓటమి పాలైంది. చైనా క్రీడాకారిణి వాంగ్ జిహి చేతిలో 16-21, 15-21తో సింధు పరాజయాన్ని చవిచూసింది. చైనీస్ ప్లేయర్ దూకుడు ముందు సింధు నిలువలేకపోయింది. వాస్తవానికి సింధు ఈ మ్యాచ్ ఆరంభంలో తన సామర్థ్యానికి మించి ఆడింది. క్రాస్ కోర్టు స్మాష్‌లతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టింది. తొలి గేమ్‌లో ఓ దశలో 5-2 పాయింట్ల ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత వాంగ్ తన పూర్వ వైభవాన్ని ప్రదర్శించింది. ఇక రెండో గేమ్‌లో సింధు ఒక దశలో 11-6 స్కోరుతో ఆధిక్యతలో ఉన్నా.. ఆ తర్వాత క్రమంగా పట్టు కోల్పోయింది. సింధుపై తీవ్ర ఒత్తిడి పెంచి ఏకధాటిగా షాట్లతో చెలరేగింది. కాలి గాయం కారణంగా గత అక్టోబర్ నుంచి ఆటకు దూరంగా ఉన్న సింధు ఆడిన తొలి టోర్నీలో అంచనాలకు మించి రాణించింది.

## ఆస్కార్ బరిలో భారతీయ చిత్రాలు సినీ ఇండస్ట్రీలో ప్రతిష్టాత్మకంగా భావించే 98వ ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది.



తాజాగా అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసిన 'రిమైండర్ లిస్టులో భారత్ నుండి నాలుగు చిత్రాలు చోటు దక్కించుకున్నాయి. మొత్తం 201 చిత్రాలతో కూడిన ఈ జాబితాలో నిలిచిన సినిమాలు 'ఉత్తమ చిత్రం' కేటగిరీలో పోటీ పడేందుకు అర్హత సాధించాయి. ఇందులో రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన 'కాంతార : ఎ లెజెండ్ చాప్టర్ 1', అనుపమ్ ఖేర్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం 'తన్వి ది గ్రేట్' ఆస్కార్ రేసులో నిలిచాయి. వీటితో పాటు బహుభాషా యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ', నూతన దర్శకుడు అభిషన్ జీవింత్ తెరకెక్కించిన తమిళ చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ' కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. రాధికా ఆప్టే నటించిన 'సిస్టర్ మిడ్‌నైట్ కూడా ఈ పోటీలో ఉంది. భారత్ నుంచి అధికారికంగా పంపబడిన నీరజ్ ఘైవాన్ చిత్రం 'హోమ్‌బౌండ్ ఇప్పటికే 'ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో టాప్-15 షార్ట్‌లిస్ట్‌లో నిలిచింది. ఆస్కార్ నిబంధనల ప్రకారం.. ఈ చిత్రాలన్నీ 2025లో అమెరికాలోని ప్రధాన మెట్రోపాలిటన్ ఏరియాల్లో కనీసం ఏడు రోజులు థియేటర్లలో ప్రదర్శితమై ఉండటంతో పాటు ఆస్కార్ అకాడమీ సూచించిన 'ఇన్‌క్లూజన్ స్టాండర్డ్స్ ప్రమాణాలను విజయవంతంగా పూర్తిచేశాయి. 2026 జనవరి 22న తుది నామినేషన్ల జాబితాను అకాడమీ ప్రకటించనుంది. అవార్డుల ప్రదానోత్సవ వేడుక 2026 మార్చి 15న లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్లో నిర్వహించనున్నారు. మొత్తం 24 విభాగాల్లో ఈ అవార్డులను అందజేస్తారు. ఉత్తమ చిత్రం కేటగిరీలో 10 సినిమాలకు, మిగిలిన విభాగాల్లో ఐదేసి సినిమాలకు నామినేషన్లు దక్కనున్నాయి.

## నాన్నే నా దేవుడు..తండ్రిపై ప్రేమను చాటుకున్న అల్లు అర్జున్




తండ్రి అల్లు అరవింద్ 77వ పుట్టిన రోజున బన్నీ ప్రత్యేక శుభాకాంక్షలునా జీవితంలో దేవుడికి దగ్గరైన వ్యక్తి నాన్నేనంటూ భావోద్వేగ పోస్ట్ఇన్‌స్టాగ్రామ్‌లో తండ్రితో దిగిన ఫొటోను షేర్ చేసిన అల్లు అర్జున్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ 77వ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. తన జీవితంలో దేవుడికి అత్యంత దగ్గరైన వ్యక్తి తన తండ్రేనంటూ ఆయనపై ఉన్న ప్రేమను, గౌరవాన్ని చాటుకున్నారు.ఈ మేరకు తన తండ్రితో కలిసి కొత్తగా ప్రారంభించిన అల్లు సినిమాస్ వద్ద దిగిన ఒక అందమైన ఫొటోను అల్లు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు నాన్న. నా జీవితంలో దేవుడికి అత్యంత దగ్గరైన వ్యక్తి మీరే. మీరు ఎల్లప్పుడూ ఆనందంగా జీవించాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు.గీతా ఆర్ట్స్ వ్యవస్థాపకుడిగా అల్లు అరవింద్ టాలీవుడ్‌లో అత్యంత విజయవంతమైన నిర్మాతల్లో ఒకరిగా పేరుగాంచారు. ఆయన నిర్మించిన చిత్రాలలో 'పసివాడి ప్రాణం', 'జల్సా', 'గజని', 'మగధీర', 'సరైనోడు', 'అల వైకుంఠపురములో' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్లు ఉన్నాయి.ఇక అల్లు అర్జున్ కెరీర్ విషయానికొస్తే, ఆయన ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప 2: ది రూల్' చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆయన పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. దర్శకుడు త్రివిక్రమ్‌తో కలిసి ఒక పౌరాణిక చిత్రంలో నటించనుండగా, ఇది 2027 ఫిబ్రవరిలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు సమాచారం. దీంతో పాటు 'పుష్ప3' సుకుమార్ దర్శకత్వంలో రానుంది. అలాగే స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది.

# సంపాదకీయం

## అమరావతిపై అవే కుట్రలు



'ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే సచివాలయం'... అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అన్న మాట ఇది. 'ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే రాష్ట్ర రాజధాని అవుతుంది.అమరావతిపై అవే కుట్రలు'ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే సచివాలయం'.అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ అన్న మాట ఇది. 'ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే రాష్ట్ర రాజధాని అవుతుంది' ముఖ్యమంత్రిగానూ, మాజీ అయ్యాకా జగన్మోహన్ రెడ్డి అన్న మాట, అంటున్న మాట ఇదే! కేసీఆర్‌జగన్‌ల మధ్య ఎన్నో సారూప్యతలు ఉన్నాయి. అందుకే కాబోలు ఇద్దరి మధ్య విడదీయలేని బంధం ఏర్పడింది. అదే సమయంలో ఆలోచనలు కూడా అదే విధంగా సాగుతున్నాయి. ఇరువురికీ మొదటి నుంచి ఉమ్మడి శత్రువు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కనుక వారు ఒకే దృక్పథంతో వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి సచివాలయానికి వెళ్లడం నామోషీగా కేసీఆర్ భావించగా, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధానే అవసరం లేదని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వారందరూ విధుల నిర్వహణకు సచివాలయానికి వెళ్లేవారు. మంత్రివర్గ సమావేశాలు కూడా అక్కడే నిర్వహించేవారు. దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇదే విధానాన్ని అనుసరించారు. కేసీఆర్ ఒక్కరే సచివాలయం ఉనికిని గుర్తించడానికి ఇష్టపడలేదు. 'ప్రగతి భవన్' పేరిట ఖరీదైన భవనాన్ని నిర్మించుకొని అక్కడే నివాసంకార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. అధికారిక సమావేశాలు, మంత్రివర్గ సమావేశాలు కూడా అక్కడే నిర్వహించేవారు. పాత సచివాలయ భవనాలను కూలగొట్టి ఆర్భాటంగా నూతన సచివాలయ భవనాన్ని నిర్మించినప్పటికీ అక్కడికి కూడా వెళ్లలేదు ఇలాంటి పోకడల వల్లనే రెండేళ్ల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ అధికారాన్ని కోల్పోయారు. 1989కి ముందు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ తరచూ గండిపేట వద్ద నిర్మించుకున్న ఆశ్రమానికి వెళ్లేవారు. అప్పుడు దానిపై విమర్శలు వచ్చాయి. 2023 ఎన్నికలకు ముందు కేసీఆర్ కూడా ప్రగతి భవన్‌లో ఉండకుండా తన ఫాం హౌస్‌లో ఎక్కువగా గడిపేవారు. ఇలాంటి చర్యల వల్ల ఇరువురూ అధికారం కోల్పోయారు. ఇప్పుడు జగన్ రెడ్డి విషయానికి వద్దాం! 'ఏ రాష్ట్రానికైనా రాజధాని అవసరమా? రాజధాని అన్న పదం రాజ్యాంగంలో ఎక్కడుంది?' అని ఆయన తాజాగా ప్రశ్నిస్తున్నారు. అమరావతిని 'సోకాల్డ్' రాజధాని అని ఎద్దేవా చేశారు. విజయవాడగుంటూరు మధ్య కాకుండా నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడమేమిటని ప్రశ్నించారు. రాజ్యాంగంలో రాజధాని అన్న పదం ఉందా? లేదా? అన్న విషయం పక్కన పెడితే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో రాజధాని అన్న పదం ఉంది కదా? ప్రపంచంలో రాజధాని లేని దేశం ఏదైనా ఉందా? మన దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందా? ఆంధ్రప్రదేశ్‌కు అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టబోతోందన్న వార్తలు వస్తున్నాయి.

# బిజినెస్

## వచ్చే వారం స్టాక్ మార్కెట్లో ఫుల్ జోష్.. కొత్తగా ఆరు ఐదు లిస్టింగులు



ప్రైమరీ మార్కెట్లో వచ్చే వారం హడావుడి కనిపించనుంది. జనవరి 12-16 మధ్య ఏకంగా 6 కొత్త ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి రాబోతున్నాయి. దీంతోపాటు 5 ఐపీఓలు వచ్చే వారమే స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ కానున్నాయి. వచ్చే వారం స్టాక్ వచ్చే వారం ఇండియన్ స్టాక్ మార్కెట్‌లో ఫుల్ జోష్ కనిపించబోతోంది. ప్రైమరీ మార్కెట్ ఫుల్ బిజీగా ఉండబోతోంది. కొత్తగా సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అవుతున్నాయి. అలాగే 5 లిస్టింగ్‌లు జరగనున్నాయి. దీంతో ఇది ఇన్వెస్టర్లను బాగా ఆకర్షించే అవకాశం ఉంది. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడుతున్న సమయంలో.. కొత్తగా ఓపెన్ అవుతున్న మార్కెట్ కు మరింత బూస్ట్ ఇచ్చే ఛాన్స్ ఉంది.

## ఈ ఏడాది భారత వృద్ధి 6.6శాతం



అత్యంత సవాళ్లతో కూడిన ప్రపంచ వాతావరణంలో సైతం భారత్ 2026 సంవత్సరంలుఖ 6.6 వృద్ధిని నమోదు చేస్తుందని ఐక్యరాజ్య సమితి. ఈ ఏడాది భారత వృద్ధి 6.6శాతంటారిఫీఫల నేపథ్యంలోనూ బలమైన పురోగతి ఐక్యరాజ్య సమితి అంచనాఐక్యరాజ్య సమితి: అత్యంత సవాళ్లతో కూడిన ప్రపంచ వాతావరణంలో సైతం భారత్ 2026 సంవత్సరంలుఖ 6.6 వృద్ధిని నమోదు చేస్తుందని ఐక్యరాజ్య సమితి (యూఎన్) అంచనా వేసింది. కల్లోలిత వాతావరణంలో కూడా ఇది అసాధారణమైన వృద్ధి అని 'ప్రపంచ ఆర్థిక పరిస్థితి-అవకాశాలు 2026' పేరు తో విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. ప్రైవేట్ వినియోగంలో బలం, ప్రభుత్వ పెట్టుబడుల పెంపు, ఇటీవల చేపట్టిన పన్ను సంస్కరణలు, వడ్డీ రేట్ల తగ్గింపు వంటివి అధిక అమెరికా టారిఫీఫలతో ఏర్పడిన ప్రతికూలతను తటస్థం చేసి దేశాన్ని బలమైన వృద్ధి బాటలో నిలిపే అంశాలని తెలిపింది. ఇటీవలే ముగిసిన 2025 సంవత్సరంలో దేశరాూ 7.4 వృద్ధి సాధించే ఆస్కారం ఉన్నట్టు తెలియచేసింది. అయితే ఈ ఏడాది అమెరికా టారిఫీఫల ప్రభావం ఎగుమతులపై మాత్రం పడవచ్చని పేర్కొంది. భారత ఎగుమతుల్లో అమెరికా వాటుగ 18 వరకు ఉంటుం ది. టారిఫీఫల కారణంగా కొన్ని వస్తువుల ఎగుమతులు ప్రభావితమైనా ఎలక్ట్రానిక్స్, స్మార్ట్‌ఫోన్లు వంటివి ఆ ప్రభావానికి దూరంగా ఉంటాయని తెలిపింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com